ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఆదివారం 18 అక్టోబర్ 2026 | Sunday 18 octobar 2026 | హైదరాబాద్ Hyderabad
సంపుటి: 28 సంచిక: 182 | Vol.No 28 Issue No .182
⇨ పేజీలు: 12+12 ⇨ వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in












## అలంపూర్ జోగులాంబ క్షేత్రంలో

# నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం

### ఏపీ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాల సమర్పణ





**తెలంగాణ స్టేట్ బ్యూరో అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన అలంపూర్ శ్రీ జోగులాంబ – బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ భక్తి శ్రద్ధలతో పులకిస్తోంది.

మిగతా 2లో..



## రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక

హైదరాబాద్ (విజన్ ఆంధ్ర) : సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, మహిళల ఆత్మీయతకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవని ముఖ్యమంత్రి అన్నారు. తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో ఆడబిడ్డలంతా ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. పూల

మిగతా 2లో..

## ఎల్ నినో ఎఫెక్ట్ :

# కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి

- ఎల్ నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి



హైదరాబాద్ : రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, అయితే ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల పరిస్థితులు పూర్తిగా భిన్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు. "ఒకప్పుడు చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రయత్నించేవాళ్లం, కానీ నేడు ఎండల తీవ్రత నుంచి మనల్ని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది" అని వ్యాఖ్యానించారు. వాతావరణంలో సంభవిస్తున్న ఈ అనూహ్య మార్పులే విద్యుత్, నీటి కొరతకు దారితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ సహజ వనరుల విలువను గుర్తించి, వాటిని పొదుపుగా వినియోగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచుకోండి.

## తెలంగాణలో తీవ్ర కరవు, 315 మండలాల్లో కరవు ఛాయలు: తుమ్మల నాగేశ్వరరావు

- రాష్ట్రంలో 315 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నట్టు గుర్తింపు
- కేంద్రం తక్షణమే సాయం చేయాలని కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రాష్ట్రవ్యాప్తంగా 23 శాతం వర్షపాత లోటు, 13 లక్షల ఎకరాల్లో తగ్గిన సాగు
- పంట నష్టపోయిన రైతులకు రూ.1,986 కోట్ల సహాయ ప్యాకేజీ ప్రతిపాదన
- ప్రమాదకరంగా పడిపోయిన జలాశయాల నీటిమట్టాలు



హైదరాబాద్ : తెలంగాణలో కరవు పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గడంతో 315 మండలాల్లో కరవు

మిగతా 2లో..

# పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ప్రైవేట్, వినోద కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఆంక్షలు
- సోషల్ మీడియాలో పోలీసుల డ్యాన్స్ వీడియోలు వైరల్ కావడంతో ఈ నిర్ణయం
- యూనిఫామ్ గౌరవాన్ని కాపాడాలని సిబ్బందికి సీవీ ఆనంద్ సూచన



హైదరాబాద్ : తెలంగాణలో పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌లో డ్యాన్సులు చేయడంపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇకపై యూనిఫామ్ ధరించి వినోద కార్యక్రమాల్లో పాల్గొన్నా, డ్యాన్సులు చేసినా కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆయన శుక్రవారం హెచ్చరించారు. ఈ

మిగతా 2లో..

## అంబర్‌పేటలో 72 అడుగుల భారీ బతుకమ్మ అదుర్స్ సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

- తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ వైభవాన్ని చాటేలా భారీ ఏర్పాట్లు




తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : హైదరాబాద్ నగరంలో బతుకమ్మ పండుగ సందడి అంబర్‌పేట గ్రౌండ్‌లో పతాక స్థాయికి చేరింది. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన 72 అడుగుల భారీ బతుకమ్మ

మిగతా 2లో..

## దసరా పండుగ వేళ ప్రయాణికులపై తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ దోపిడీ

# పండుగ పేరుతో జేబులకు చిల్లు!




తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 17, విజన్ ఆంధ్ర: దసరా పండుగ వేళ సొంతూరికి వెళ్లాలని ఆశగా ఎదురుచూస్తున్న లక్షలాది మంది సామాన్య, మధ్య తరగతి ప్రయాణికులపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TGSRTC) యాజమాన్యం స్పెషల్ దోపిడీకి తెరలేపింది. పండుగ రద్దీని ఆసరాగా చేసుకుని సాధారణ సర్వీసులను కావాలనే తగ్గించి, స్పెషల్ బస్సులను విచ్చలవిడిగా రోడ్డెక్కిస్తూ టికెట్ ధరపై ఏకంగా 50 శాతం అదనపు చార్జీని బలవంతంగా వసూలు చేస్తూ ప్రయాణికుల నడ్డి విరుస్తోంది. పండుగ సమయంలో ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన ప్రజా రవాణా సంస్థ, ఉన్న రద్దీనే సొమ్ము చేసుకునేలా వ్యాపార ధోరణిలో వ్యవహరిస్తోందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్ కంటే ఘోరంగా ప్రభుత్వ సంస్థనే ప్రజలను దోచుకుంటుందా అనే ప్రశ్న ప్రయాణికుల నుంచి వినిపిస్తోంది. విజన్ ఆంధ్ర సేకరించిన అధికారిక సమాచారం ప్రకారం ఈ దోపిడీ ఏ స్థాయిలో జరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. హైదరాబాద్ నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి శుక్రవారం మొత్తం 30 బస్సులు నడపగా అందులో 20కి పైగా బస్సులు కేవలం స్పెషల్ బస్సులే కాగా,శనివారం 38 సర్వీసులు నడపాలని నిర్ణయించగా అందులో 25కి పైగా స్పెషల్ బస్సులే ఉండడం గమనార్హం. అంటే సాధారణ బస్సు కోసం ఎదురుచూసే సామాన్య ప్రయాణికుడికి ఆ బస్సు దొరికే

మిగతా 2లో..



# విజయదశమికి ముస్తాబైన తెలంగాణ

- జమ్మిచెట్టు వద్ద బంగారం పంచ వేళ
- మంగళవారం విజయదశమి
- తెలంగాణలో అతి పెద్ద పండుగకు సర్వం సిద్ధం!
- నాలుగైదు రోజుల పాటు దసరా జాతర
- సొంత గ్రామాల బాట పట్టిన లక్షలాది మంది
- జమ్మి, పూజ, రావణ దహనానికి ఏర్పాట్లు పూర్తి!

మిగతా 2లో..

## తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

- ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక
- ఉత్తర తమిళనాడు తీరంపై కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- హైదరాబాద్ సహా అనేక జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ




## తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర.. చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం

- తెలంగాణలో కరవు పరిస్థితులకు ప్రభుత్వమే కారణమని ఆరోపణ,
- దేవాదులలో 10 మోటార్లకు మూడు మాత్రమే నడుస్తున్నాయని విమర్శ,
- గోదావరి జలాల తరలింపునకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- గోదావరి-కావేరి అనుసంధాన ప్రతిపాదనపై హరీశ్‌రావు అభ్యంతరం,
- తెలంగాణ నీటి ప్రయోజనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శ



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తూ తెలంగాణ సమాజానికి తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో నీళ్లు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం చేతులెత్తేస్తోందని మండిపడ్డారు. అత్యంత కీలకమైన సాగునీటి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా

మిగతా 2లో..

## మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు

- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి
- అమరావతి నిర్మాణం, రాష్ట్రంలోని అభివృద్ధి కార్యక్రమాలపై వివరించిన చంద్రబాబు
- మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి నారా లోకేశ్
- మధ్యప్రదేశ్ సీఎంకు తన యువగళం పాదయాత్ర పుస్తకాన్ని అందించిన లోకేశ్
- తన పాదయాత్ర అనుభవాలను మోహన్ యాదవ్‌తో పంచుకున్న నారా లోకేశ్



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శనివారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఈ

మిగతా 2లో..

## కావ్య-అనిరుధ్ వివాహ రిసెప్షన్.. చంద్రబాబు, లోకేశ్ లను ఆహ్వానించిన మారన్ దంపతులు

- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సన్ గ్రూప్ చైర్మన్ కళానిధి మారన్ భేటీ
- కుమార్తె కావ్య-అనిరుధ్ వివాహ రిసెప్షన్‌కు రావాల్సిందిగా ఆహ్వానం
- నవంబరు 21న చెన్నైలో రిసెప్షన్

మిగతా 2లో..



## తెలంగాణకు రేపటి నుంచి వర్ష సూచన.. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో వార్నింగ్ జారీ చేసింది. ఉత్తర తమిళనాడు, దానిని ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 4.5 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వర్షంతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. రేపు (అక్టోబర్ 18) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం సహా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.

## తెలంగాణ నీళ్లను తరలించే కుట్ర.. చంద్రబాబు ప్లాన్‌కు రేవంత్ సహకారం

వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో 10 మోటార్లు అందుబాటులో ఉన్నప్పటికీ మూడు మాత్రమే నడిపిస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. తాము అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాతే ప్రభుత్వం స్పందించిందని అన్నారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ వర్షపాతం నమోదైనా అక్కడ కరవు పరిస్థితులు, పంటల సాగుకు విరామం ప్రకటించే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గోదావరి జలాలను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో తెలంగాణ నీటిని తరలించే ప్రతిపాదనలకు రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. గతంలో గోదావరి-బనకచర్ల, గోదావరి-నల్లమలసాగర్ ప్రతిపాదనలు ముందుకు సాగలేదని, ఇప్పుడు గోదావరి-కావేరి అనుసంధానం పేరుతో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీ నేతలు ఇలాంటి ప్రతిపాదనలు చేయలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతే ఏపీ పాలకులు కొత్త ప్రతిపాదనలను తెరపైకి తెస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

## మధ్యప్రదేశ్ సీఎంకు ఏపీ అభివృద్ధిని వివరించిన చంద్రబాబు

భేటీ సాగింది. ఈ సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం సహా రాష్ట్రంలో తాము చేపట్టబోతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చంద్రబాబు, మోహన్ యాదవ్‌కు సమగ్రంగా వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన తన విజన్, ప్రణాళికలను ఆయనతో పంచుకున్నారు. అంతకుముందు, ముఖ్యమంత్రి నివాసానికి విచ్చేసిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌కు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో లోకేశ్ కూడా పాలుపంచుకున్నారు. తాను ఇటీవలే పూర్తిచేసిన 'యువగళం' పాదయాత్ర విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆయన మోహన్ యాదవ్‌కు బహూకరించారు. తన పాదయాత్ర అనుభవాలను, ప్రజల నుంచి వచ్చిన స్పందనను, రాష్ట్ర సమస్యలపై తాను చేసిన అధ్యయనాన్ని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రికి లోకేశ్ వివరించారు.

## చంద్రబాబు, లోకేశ్ లను ఆహ్వానించిన మారన్ దంపతులు

వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ ప్రచారం

ప్రముఖ పారిశ్రామికవేత్త, సన్ టీవీ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ తన అర్ధాంగి కావేరి కళానిధితో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమ కుమార్తె కావ్య మారన్, ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ల వివాహ రిసెప్షన్‌కు హాజరు కావాల్సిందిగా వారు ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెన్నైలో నవంబరు 21న జరగనున్న వివాహ రిసెప్షన్ వేడుకకు సంబంధించిన ఆహ్వాన పత్రికను కళానిధి మారన్ దంపతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వయంగా అందజేశారు. ఈ భేటీ ఆద్యంతం స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. అనంతరం, కళానిధి మారన్ దంపతులు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కూడా కలిశారు. ఆయనకు కూడా తమ కుమార్తె వివాహ రిసెప్షన్ ఆహ్వాన పత్రికను అందించి, వేడుకకు రావాల్సిందిగా కోరారు. రాజకీయ, వ్యాపార రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తుల మధ్య ఈ ఆత్మీయ కలయిక ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, అనిరుధ్-కావ్యాల వివాహం నవంబరు 11న గ్రీస్ లో జరుగుతుందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## రాష్ట్ర ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పండుగ బతుకమ్మ ప్రతి ఇంటా ఆనందాల పూలవాన కురిపించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవం తరతరాల పాటు కొనసాగాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రజల సాంస్కృతిక వైభవాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పడంతో పాటు అనేక సామాజిక అంశాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, ఆడబిడ్డల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

# అలంపూర్ జోగులాంబ క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం

ఏపీ ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పణ:

శ్రీ జోగులాంబ అమ్మవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను ఘనంగా సమర్పించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ సిరి ఐఏఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దీప్తి, కర్నూలు జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనం అందించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో దీప్తి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ ఏర్పాట్లు వైభవంగా జరుగుతున్నాయని, నిత్యం అమ్మవారికి వివిధ అలంకారాలు, చండీ హోమాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పోలీస్ యూనిఫామ్‌లో డ్యాన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

మేరకు రాష్ట్రంలోని అన్ని పోలీస్ యూనిట్ల అధిపతులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కాలంలో పలువురు పోలీసు సిబ్బంది, అధికారులు పండుగలు, ప్రైవేట్ కార్యక్రమాల్లో యూనిఫామ్‌లోనే డ్యాన్సులు చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గణేశ్ నిమజ్జనం, మేడారం జాతర, వీడ్కోలు సమావేశాలు వంటి సందర్భాల్లో జరిగిన ఈ ఘటనలు పోలీసు శాఖ క్రమశిక్షణపై ప్రజా విమర్శలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో డీజీపీ తాజా ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ యూనిఫామ్ అనేది బాధ్యత, అధికారం, క్రమశిక్షణకు ప్రతీక అని, దాని గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీజీపీ నొక్కిచెప్పారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడటం సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని స్పష్టం చేశారు.

# విజయదశమికి ముస్తాబైన తెలంగాణ

తెలంగాణ స్టేట్ బ్యూరో,అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర

తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగగా, ప్రజలందరూ అత్యంత ఇష్టంగా జరుపుకునే దసరా పండుగకు రాష్ట్రమంతా సర్వం సిద్ధమైంది. ఈ ఏడాది విజయదశమి మంగళవారం రానుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి నుంచే పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణలో దసరా అంటే కేవలం ఒకరోజు పండుగ కాదు, ఇది దాదాపు నాలుగైదు రోజుల పాటు జరుపుకునే పెద్ద జాతర, పెద్ద పండుగ. బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ముగిసిన తర్వాత వచ్చే విజయదశమి కోసం ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. తెలంగాణ సంస్కృతిలో దసరాకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. తెలంగాణలో ఎక్కడ ఉన్నా, హైదరాబాద్, ముంబై, బెంగళూరు లాంటి మహా నగరాల్లో స్థిరపడిన వారు సైతం తమ సొంత గ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను సంతోషంగా జరుపుకోవడం ఇక్కడి ఆనవాయితీ. అందుకే ఇప్పటి నుంచే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రహదారులన్నీ ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. పల్లె పల్లెలో ఇళ్లన్నీ శుభ్రం చేసుకుని, మామిడి తోరణాలు కట్టి, కొత్త రంగులతో పండుగకు స్వాగతం పలుకుతున్నారు. దసరా రోజున తెలంగాణ సంస్కృతిలో రెండు ప్రధాన ఘట్టాలు ఎంతో ప్రత్యేకంగా, పవిత్రంగా జరుగుతాయి. అందులో మొదటిది జమ్మి చెట్టుకు పూజ చేయడం, దీనినే శమీ పూజ అని కూడా అంటారు. పాండవులు అజ్ఞాతవాసానికి వెళ్తూ తమ ఆయుధాలను జమ్మి చెట్టుపైనే దాచారని పురాణ కథనం. అందుకే దసరా రోజున జమ్మి చెట్టు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, "శమీ శమీ శమయతే పాపం, శమీ శత్రు వినాశినీ" అంటూ మంత్రాలు చదివి, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దలకు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవడం తెలంగాణలో అనాదిగా వస్తున్న ఆచారం. ఈ బంగారాన్ని పంచుకోవడం వల్ల విజయం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు కలుగుతాయని ప్రజల నమ్మకం. ఇక రెండో ప్రధాన ఘట్టం రావణాసురుని దహనం. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా రోజు సాయంత్రం వేళ ప్రతి పట్టణంలో, నగరంలో రావణాసురుడి భారీ దిష్టిబొమ్మను దహనం చేస్తారు. రాముడు రావణుడిపై సాధించిన విజయానికి ప్రతీకగా ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తారు. ఈ దృశ్యాన్ని చూడడానికి వేలాది మంది చిన్నా పెద్దా తరలివస్తారు. దీంతో పాటు జిల్లాల్లో అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోగా, పల్లెల్లో పిల్లల కోలాటాలు, ఎడ్ల బండల పోటీలు, పెద్దల ఆశీర్వాదాలు, కొత్త బట్టలు, పిండివంటలతో తెలంగాణ పల్లెలన్నీ పండుగ శోభతో వెల్లివిరుస్తున్నాయి. మంగళవారం నాడు జరుపుకునే ఈ విజయదశమి రాష్ట్ర ప్రజలందరికీ విజయాలను, సుఖ సంతోషాలను, అష్టైశ్వర్యాలను తీసుకురావాలని, చెడుపై మంచి ఎప్పుడూ గెలవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## తెలంగాణలో తీవ్ర కరవు, 315 మండలాల్లో కరవు ఛాయలు: తుమ్మల నాగేశ్వరరావు

ఛాయలు అలుముకున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని తక్షణమే ఆదుకోవాలని, సూక్ష్మ సేద్యం (మైక్రో ఇరిగేషన్), మధ్యంతర పంట విత్తనాల పంపిణీకి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వ్యవసాయ సంక్షోభాన్ని ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. మద్దతు ధరతో మొక్కజొన్న, జొన్న తదితర పంటలను 100 శాతం కొనుగోలు చేయాలని, ధరల మద్దతు పథకం కింద ఉన్న 25 శాతం కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. రసాయన ఎరువుల ధరలు, సబ్సిడీలను హేతుబద్ధీకరించడంతో పాటు, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇదే అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన అనధికారిక క్యాబినెట్ సమావేశంలోనూ సుదీర్ఘంగా చర్చ జరిగింది. రాష్ట్రంలోని 315 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నాయని, వాటిలో 101 మండలాల్లో తీవ్ర కరవు, 214 మండలాల్లో ఓ మోస్తరు కరవు నెలకొందని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. పంట నష్టపోయిన రైతులకు అండగా నిలిచేందుకు రూ. 1,986.89 కోట్లతో కూడిన సహాయ ప్యాకేజీని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. గణాంకాల ప్రకారం, జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య రాష్ట్రంలో సాధారణంగా 740.6 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 615.5 మి.మీ. మాత్రమే నమోదైంది. అక్టోబర్ 15 నాటికి ఈ వర్షపాత లోటు 23 శాతానికి చేరింది. దీని ప్రభావంతో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం 13.22 లక్షల ఎకరాలు తగ్గి, 126.06 లక్షల ఎకరాలకు పరిమితమైంది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 3.58 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు, రాష్ట్రంలోని ప్రధాన జలాశయాల్లో నీటి నిల్వలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. 466 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం కేవలం 209.45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ పరిస్థితుల్లో తాగునీటి అవసరాలకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, సాగునీటి విడుదలను పరిమితం చేయాలని అధికారులు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. కరవును అధికారికంగా ప్రకటించి, కేంద్రం నుంచి గరిష్ఠంగా సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర నివేదికను సిద్ధం చేస్తోంది.

## దసరా పండుగ వేళ ప్రయాణికులపై తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ దోపిడీ పండుగ పేరుతో జేబులకు చిల్లు!

అవకాశమే లేకుండా చేస్తున్నారు. అలాగే ఉత్తర తెలంగాణలో అత్యంత రద్దీగా ఉండే జూబ్లీ బస్ స్టేషన్ నుంచి మంచిర్యాలకు శుక్రవారం 31 బస్సులు నడిపితే అందులో 26 బస్సులు స్పెషల్ బస్సులే కావడం దారుణమని చెప్పవచ్చు. అంటే దాదాపు 84 శాతం బస్సులు అదనపు చార్జీ వసూలు చేసేవే. శనివారం ఏకంగా 56 బస్సులు నడపాలని నిర్ణయించగా అందులో 37 బస్సులు స్పెషల్ బస్సులే నడపనుంది ఆర్టీసీ. దీన్ని బట్టి సాధారణ చార్జీతో వెళ్లాల్సిన పేద ప్రయాణికుడికి అవకాశం లేకుండా చేసి బలవంతంగా స్పెషల్ బస్సుల్లో 50 శాతం ఎక్కువ చార్జీ చెల్లించేలా చేస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. బస్టాండ్లలో ప్రయాణికుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంది. ఏడాదికోసారి వచ్చే దసరా పండుగకు పిల్లలతో, కుటుంబంతో ఇంటికి వెళదామంటే 400 రూపాయల టికెట్ కు 600 రూపాయలు వసూలు చేస్తూ ఆర్టీసీ దోచుకుంటోందని, కావాలనే సాధారణ బస్సులు తీసేసి స్పెషల్ బస్సులు పెట్టడం దారుణమని ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేతిలో డబ్బులు లేక, సాధారణ బస్సు కోసం గంటల తరబడి వేచి చూస్తున్నా రాకపోవడంతో చేసేదేమీ లేక అధిక ధర పెట్టి స్పెషల్ బస్సు ఎక్కాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇది ప్రజా రవాణా సంస్థ తీరా లేక ప్రైవేట్ దోపిడీ సంస్థ తీరా అని ప్రశ్నిస్తున్నారు. పండుగ వేళ ప్రజలపై భారం మోపకుండా స్పెషల్ పేరుతో జరుగుతున్న అదనపు చార్జీల దోపిడీని వెంటనే నిలిపివేసి సాధారణ చార్జీలతోనే అదనపు బస్సులు నడపాలని, సామాన్యుడికి అండగా నిలవాలని ప్రయాణికులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని, ౹+ా౼జ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ అక్రమ వసూళ్లపై విచారణ జరిపి, ప్రయాణికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం కుప్పకూలిపోయింది.. కత్తులు, కర్రలతో మా వాళ్లను వెంటాడుతున్నారు : జగన్

- రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్
- నామినేషన్ల ప్రక్రియలో టీడీపీ గూండాయిజం చేస్తోందని ఆరోపణ
- పోలీసుల సమక్షంలోనే ఎంపీలపై దాడులు జరిగాయని వెల్లడి
- చంద్రబాబు పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తోందని విమర్శ



ఆంధ్రప్రదేశ్‌లో రాజ్యాంగం పూర్తిగా కుప్పకూలిపోయిందని, ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ హింసకు పాల్పడుతోందని ఆరోపిస్తూ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీ కార్యకర్తలకు గూండా లైసెన్స్‌లు ఇచ్చి, వారికి అండగా పోలీసు యంత్రాంగాన్ని వాడుకుంటున్నారని జగన్ ఆరోపించారు. "రాజకీయ హింసావాదిగా తన చరిత్రను మరోసారి చాటుకుంటూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్‌ను నడిపిస్తున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులు కనీసం నామినేషన్లు కూడా వేయలేని దుస్థితి సృష్టించారు" అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు. వైసీపీ అభ్యర్థులను పోలీసుల సమక్షంలోనే కత్తులు, కర్రలతో వెంటాడుతున్నారని, నామినేషన్ పత్రాలను లాక్కుని చించివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి వేళ అభ్యర్థులను పోలీసులు అక్రమంగా ఎత్తుకెళుతున్నారని, ఇదే చంద్రబాబు మార్కు ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. ఈ దాడుల్లో తమ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు కూడా బాధితులయ్యారని జగన్ తెలిపారు. అభ్యర్థులకు ప్రపోజర్లుగా వెళ్లిన ఎంపీలపై పోలీసుల సమక్షంలోనే దాడులు జరిగాయని, వారి చేతుల్లోంచి నామినేషన్ పత్రాలు లాక్కుని చించేశారని వివరించారు. "ఎంపీలకే రక్షణ లేని రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏమిటి?" అని నిలదీశారు. కడప, పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి, పుంగనూరు, తిరుపతి, దర్శి, గురజాల సహా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని, ఇవి చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం ఎంతగా దిగజారిపోయిందో చూపుతున్నాయని అన్నారు. పులివెందులలో పోలీసులు జరిపిన కాల్పులు ప్రజాస్వామ్యంపై పేల్చిన తూటాలని, దీని వెనుక చంద్రబాబు కుట్ర ఉందని జగన్ ఆరోపించారు. నామినేషన్ వేయడానికి వచ్చిన వారిపై పోలీసులు ఎందుకు దాడి చేశారని, ఎందుకు కాల్పులు జరిపారని ప్రశ్నించారు. "నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం ఎన్నికలా? ప్రతిపక్ష అభ్యర్థులను పోలీసులతో ఎత్తుకెళ్లడం ప్రజాస్వామ్యమా? ఎంపీలపైనే దాడులు చేయించడం రాజ్యాంగ పాలనా?" అని చంద్రబాబును ఉద్దేశించి జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న ఈ పరిస్థితుల్లో కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "సూపర్ 6, సూపర్ 7ల మోసాలతో ప్రజలకు బాండ్లు ఇచ్చి మరీ మోసం చేసిన ఈ వెన్నుపోటు పార్టీ నుంచి ఇంతకన్నా ఏమి ఆశించగలం!" అని జగన్ తన పోస్టును ముగించారు.

## ఐపీఎల్ 2027 వేలానికి ముహూర్తం ఖరారు.. ఈసారి గోవాలో!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అభిమానులకు బీసీసీఐ కీలక అప్‌డేట్ ఇచ్చింది. ఐపీఎల్ 2027 సీజన్‌కు సంబంధించిన వేలం తేదీని, వేదికను బోర్డు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది వేలం ప్రక్రియ డిసెంబర్ 16న గోవా వేదికగా జరగనుంది. ఈ మేరకు మొత్తం 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుంచి శనివారం సమాచారం అందినట్లు తెలుస్తోంది. గోవాలోని ఐటీసీ గ్రాండ్ హోటల్ ఈ వేలానికి ఆతిథ్యం ఇవ్వనుంది. వేలానికి ఒక రోజు ముందు, అంటే డిసెంబర్ 15న ఫ్రాంచైజీల ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా బ్రీఫింగ్ సెషన్ నిర్వహించనున్నారు. బీసీసీఐ లాజిస్టిక్స్ బృందం ఇప్పటికే వాట్సాప్ సందేశం ద్వారా ఫ్రాంచైజీలకు ప్రాథమిక సమాచారం అందించగా, దీనిపై అధికారికంగా ఈ-మెయిల్ ద్వారా ధ్రువీకరణ రావాల్సి ఉంది. గత మూడు సీజన్లుగా ఐపీఎల్ వేలం విదేశీ గడ్డపైనే నిర్వహించారు. 2024 సీజన్ కు దుబాయ్, 2025 సీజన్ కు జెడ్డా, 2026 సీజన్ కు అబుదాబి నగరాలు ఈ వేలానికి ఆతిథ్యమిచ్చాయి. ఈ క్రమంలో మూడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఐపీఎల్ వేలం తిరిగి భారత్‌లో జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫ్రాంచైజీల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న బోర్డు, ఈసారి స్వదేశంలోనే వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ వంటి అధికారులు డిసెంబర్ మధ్యలో గోవాలో వేలం జరపవచ్చని సంకేతాలిచ్చారు.

## అంబర్‌పేటలో 72 అడుగుల భారీ బతుకమ్మ అదుర్స్ సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. నగరంలోనే అత్యంత ఎత్తైన, అతి పెద్ద బతుకమ్మగా నిలిచిన ఈ భారీ బతుకమ్మను తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు నెల రోజులకు పైగా శ్రమించారు. రంగురంగుల పూలతో, ఆకర్షణీయమైన డిజైన్లతో తయారు చేసిన ఈ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని కళ్లకు కట్టినట్టు చూపిస్తోంది. దీనిని చూసేందుకు నగరం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు తరలివస్తున్నారు. ఈ భారీ బతుకమ్మ ఏర్పాట్లను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి స్వయంగా సందర్శించి పరిశీలించారు. గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తెలంగాణ ఆడబిడ్డల పండుగ అయిన బతుకమ్మను ఇంత భారీ ఎత్తున, ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని, ఇది తెలంగాణ సంస్కృతిని దేశవ్యాప్తంగా చాటి చెబుతుందని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అంబర్‌పేట గ్రౌండ్‌లో బతుకమ్మ ఉత్సవాల కోసం ప్రత్యేకంగా లైటింగ్, సౌండ్ సిస్టమ్, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు, భద్రతా చర్యలు చేపట్టారు. రానున్న రెండు మూడు రోజుల పాటు ఇక్కడ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. వేలాది మంది ఆడబిడ్డలు ఒకే చోట చేరి బతుకమ్మ ఆటలు ఆడనున్నారు. జై తెలంగాణ! జై బతుకమ్మ! అంటూ నినాదాలతో అంబర్‌పేట గ్రౌండ్ మార్మోగనుంది.

# గురువు కోమటిరెడ్డి కోసం తలైనా ఇస్తా..

- కానీ నీళ్ల కోసం యుద్ధమే: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- ఏదుల నుంచి డిండికి నీటిని తరలించడాన్ని అంగీకరించేది లేదన్న అనిరుధ్ రెడ్డి
- పాలమూరు నీళ్ల కోసం గురువునైనా ఎదిరిస్తానని వ్యాఖ్య
- తనకు పాలమూరు ప్రయోజనాలే ముఖ్యమన్న అనిరుధ్



జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ గురువైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోసం తన తలనైనా నరుక్కుంటానని... కానీ పాలమూరు ప్రాంత నీటి హక్కుల విషయంలో మాత్రం రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీళ్ల కోసం అవసరమైతే గురువుతోనైనా యుద్ధం చేస్తానని, తన ప్రాంత ప్రయోజనాలే తనకు ముఖ్యమని తేల్చిచెప్పారు. దజడ్చర్లలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల మధ్య నీటి కేటాయింపుల వివాదంపై ఆయన తన వైఖరిని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించే ప్రతిపాదనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని అన్నారు. ముందుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పాలమూరుకు నీరందించాకే, డిండికి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు కేవలం 60 శాతమే పూర్తయ్యాయని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కోసం జేఏసీ తలపెట్టిన జలదీక్షకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ప్రాజెక్టు సాధన కోసం పాలమూరు ఎమ్మెల్యేలంతా ఐక్యంగా పోరాడతామని చెప్పారు. అదే సమయంలో, ప్రతి అంశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనవసరంగా లక్ష్యంగా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.

## దళితులు, గిరిజనులు, మైనార్టీలే 'సర్' అసలైన లక్ష్యం: మధు యాష్కీ

- మోదీ ప్రభుత్వం 13 కోట్ల ఓట్లను తొలగించిందన్న మధు యాష్కీ
- 'సర్' ప్రక్రియ ద్వారా ఈ తొలగింపు జరిగిందని వెల్లడి
- రాజ్యాంగ పరిరక్షణ కోసమే తమ పోరాటమని స్పష్టీకరణ



ఏఐసీసీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (SIR) పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... తొలగించిన ఓట్లలో ఎక్కువ శాతం దళితులు, ఆదివాసీలు, మైనారిటీ వర్గాలకు చెందినవే ఉన్నాయని అన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని, దాని పరిరక్షణ కోసమే 2017లో రాహుల్ గాంధీ ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ పోరాటం కాంగ్రెస్ భవిష్యత్తు కోసం కాదని, దేశ ప్రజల భవిష్యత్తు కోసమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న ఈ ఆరోపణలను భారత ఎన్నికల సంఘం గతంలోనే ఖండించింది. 13 కోట్ల ఓట్లను తొలగించారనడం అవాస్తవమని, ముసాయిదా జాబితాల రూపకల్పన సమయంలో 'నివాసం లేనివారు, చిరునామా మారినవారు, మరణించినవారు, డూప్లికేట్' కేటగిరీ కింద గుర్తించిన వారి సంఖ్య మాత్రమే అదని ఈసీ అక్టోబర్ 2న ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ ఫెలోషిప్ ద్వారా మొదటి బ్యాచ్‌లో 50 మందికి, రెండో బ్యాచ్‌లో 100 మంది నిపుణులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

# సంపాదకీయం

## మోదీ ట్రాప్‌లో కాంగ్రెస్ !

యుద్ధరంగానికి వెళ్లేటప్పుడు శత్రువు ఎవరో, అతడి వ్యూహం ఏంటో తెలియనంత వరకు ఏ సైన్యమూ విజయ తీరాలకు చేరలేదు.''ఇది రాజకీయాలకూ వంద శాతం వర్తిస్తుంది. భారత రాజకీయ చరిత్రలో శతాబ్దానికి పైగా మూలాలున్న గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్, ప్రస్తుతం తన రాజకీయ దిశనూ, దశనూ పూర్తిగా కోల్పోయిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు పన్నుతున్న రాజకీయ వ్యూహాలను అర్థం చేసుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం దారుణంగా విఫలమవుతోంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నరేంద్ర మోదీ నిర్దేశించిన రాజకీయ బాటలోనే నడుస్తూ, ఆయన చేతిలో ఓ పకడ్బందీ కీలుబొమ్మలా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, ఈవీఎంల పనితీరుపై రచ్చ చేస్తూ, భారత ఎన్నికల సంఘంపై , సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై బహిరంగ సమరం ప్రకటించింది. ఎన్నికల సంఘాన్ని కేవలం బిజెపి మరొక అనుబంధ విభాగంగా ముద్రవేస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు తాపత్రయపడుతోంది. ఇక్కడే కాంగ్రెస్ తన ప్రాథమిక లాజిక్‌ను మిస్సయ్యింది. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఢీకొట్టాల్సింది బిజెపి అనే ప్రత్యర్థి పార్టీని మాత్రమే. కానీ ప్రజాస్వామ్య మూలస్తంభమైన ఎన్నికల సంఘాన్ని బిజెపి రూపంగా చిత్రీకరిస్తూ పోరాడటం ఎంతవరకు సమంజసం?. భారతీయ ఎన్నికల వ్యవస్థ అంత సులువుగా ఫలితాలను మార్చేసే లేదా ప్రభావితం చేసే బలహీనమైన వ్యవస్థ కాదనే సత్యం సగటు పౌరుడికి తెలుసు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది పోలింగ్ సిబ్బంది, బూత్ లెవెల్ ఆఫీసర్లు , వివిధ పార్టీల ఏజెంట్లు కలసి క్షేత్రస్థాయిలో ప్రక్రియను నిర్వహిస్తారు. లక్షల సంఖ్యలో ఉండే క్షేత్రస్థాయి సిబ్బంది ఏదో ఒక రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తూ, ఓట్లు తీసేయడమో లేదా వేయడమో ఓ ఆదేశంతో చేయడం అసాధ్యం. అంత పెద్ద ఎత్తున అక్రమాలు చేయడం క్షేత్రస్థాయిలో సాధ్యం కాదన్న క్లారిటీ సామాన్య పౌరులకు ఉంది. కానీ, ఈ చిన్న విషయాన్ని పక్కనబెట్టి, ఎన్నికల సంఘాన్ని బూచిగా చూపిస్తూ రాజకీయం చేయడమే బిజెపి పరిచిన అసలైన ట్రాప్ . ఈ ట్రాప్‌లో పడిన కాంగ్రెస్, ప్రజా సమస్యలను వదిలేసి, ఈసీ రాజీనామాల చుట్టూ తిరుగుతూ రోజురోజుకు ప్రజలకు మరింత దూరమవుతోంది. ఈ రాఎఖీ ప్రక్రియ , ఈసీ వ్యతిరేక ఉద్యమాల వల్ల సామాన్య ప్రజల జీవనంలో ఎలాంటి అలజడీ లేదు. విపక్షాలు చెప్తున్న ఆరోపణలతో సగటు పౌరులు ఏమాత్రం ప్రభావితం కాలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేపడుతున్న ఈ ఉద్యమాలకు ఎలాంటి ప్రజాదరణ లభించడం లేదు. స్థానిక నేతలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు ఢిల్లీ వీధుల్లోకి వచ్చి లేదా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నా, ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదు. ఇక్కడొక చేదు రాజకీయ సంకేతాన్ని కాంగ్రెస్ గమనించాల్సి ఉంది. చాలా వరకు ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అట్టడుగు స్థాయిలో ఉనికే కరువైంది. కాంగ్రెస్ పార్టీకి కొంతమేర బలం ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో, వారు చేస్తున్న ఈ ఉద్యమానికి ఉనికి లేకుండా పోయింది. పార్టీ ఉనికి ఉన్న చోట ఉద్యమానికి స్పందన లేకపోవడం, ఉద్యమం నడిపించాలని చూస్తున్న చోట పార్టీకే పునాదులు లేకపోవడం దేనికి సంకేతం? కాంగ్రెస్ పూర్తిగా ప్రజా పునాదిని కోల్పోయిందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం కాదా? బిజెపి విసురుతున్న తీవ్ర హిందూత్వ భావజాలాన్ని తట్టుకోవడానికి, దానికి కౌంటర్ ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ సాఫ్ట్ హిందూత్వ మార్గాన్ని ఎంచుకుంది. అగ్రనేతలు రాముడు, శివుడు అంటూ కొత్త రాజకీయం ప్రారంభించారు. శివుడు మా దేవుడు అంటూ ప్రకటనలు చేస్తున్నారు. గుళ్ల చుట్టూ తిరగడం, కొత్త దీర్ఘాలు తీయడం ప్రారంభించారు. బిజెపి నిర్మించిన అదే పిచ్‌పై బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ వ్యూహం వల్ల కాంగ్రెస్‌కు ఒరిగింది ఏమీ లేదు సరే కదా, ఉన్నది ఊడింది. సాంప్రదాయ ముస్లిం ఓటర్లలో అసంతృప్తికి ఇది కూడా ఓ కారణం. కాంగ్రెస్ అవకాశవాద హిందూత్వ ధోరణిని చూసి ముస్లింలు ఆ పార్టీకి దూరమై, సొంత ప్రాంతీయ శక్తులను ఆశ్రయిస్తున్నారు. సాఫ్ట్ హిందూత్వ నాటకాలను అసలైన హిందూ ఓటర్లు ఎంతమాత్రం నమ్మడం లేదు. ఒరిజినల్ హిందూత్వ బ్రాండ్ అందుబాటులో ఉన్నప్పుడు, నకిలీ సాఫ్ట్ వెర్షన్‌ను వారెందుకు ఆదరిస్తారు?. ఫలితంగా, బిజెపి పరిచిన మార్గంలోనే పయనిస్తూ కాంగ్రెస్ పార్టీ తన పరిధిని నిరంతరం కుంచించుకుపోయేలా చేసుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుండెల మీద చేయి వేసుకుని, తమ సామాజిక ఓటు బ్యాంక్ పునాదులు ఎలా కదిలిపోయాయో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సామాజిక వర్గం ఈ రోజు కాంగ్రెస్‌తో ఉంది?. ఓసీలు ఎప్పుడో కాంగ్రెస్‌కు దూరమయ్యారు. బిజెపి లేదా స్థానిక ప్రాంతీయ పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్‌ను పూర్తిగా పక్కనబెట్టారు. బిజెపి సాధించిన అతిపెద్ద రాజకీయ విజయం ఓబీసీలను తమ వైపు తిప్పుకోవడం. మిగిలిన ఓబీసీ ఓటు బ్యాంక్ ప్రాంతీయ పార్టీల చేతుల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలు, కొత్తగా ఆవిర్భవించిన సొంత వర్గ నేతల ముస్లింలు వైపు వెళ్తున్నారు. దళిత, క్రైస్తవ వర్గాల్లోని ఒక భాగం మాత్రమే ప్రస్తుతం కాంగ్రెస్‌కు మిగిలి ఉన్న బలహీనమైన ఆసరా. అంతేకాదు, కులమతాలకు అతీతంగా ఉండే సమాజంలోని మధ్యతరగతి పౌరులు, విద్యార్థులు, ఉద్యోగులు బిజెపి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే వారైనా సరే? కాంగ్రెస్‌కు ఓటేయడానికి వెనుకంజ వేస్తున్నారు. బిజెపిని వ్యతిరేకించడం సరే, కానీ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ మనల్ని మనం ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చుకోవాలా? బలహీనమైన, దిశాలేని నాయకత్వానికి రాజ్యాధికారం ఇవ్వాలా? అని సగటు మధ్యతరగతి పౌరుడు ఆలోచిస్తున్నాడు. ఈ భయాన్ని, అనుమానాన్ని పోగొట్టడంలో కాంగ్రెస్ ఘోరంగా విఫలమైంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా ఢిల్లీలోని ఏసీ గదులు, జంతర్ మంతర్ ధర్నాలు, లాజిక్ లేని ఈసీ వ్యతిరేక పోరాటాల నుంచి బయటకు రావలసి ఉంది. శత్రువు విసిరిన ఎరను మింగి, మోదీ పన్నిన వ్యూహాల్లోనే తిరుగుతూ మా ఓట్లు పోయాయి, వ్యవస్థలు పోయాయి అని రోదించడం వల్ల ఏ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదు. ప్రజాస్వామ్యంలో ప్రజల నిజమైన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, గ్రామీణ ప్రాంతాల సంక్షోభం వంటి అంశాలపై నిర్మాణాత్మకంగా పోరాడకుండా, కేవలం వ్యవస్థల వైఫల్యాన్ని వేలెత్తి చూపిస్తూ కాలక్షేపం చేస్తే కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కని రోజులు ముందే ఉన్నాయి. యూపీఏ ప్రభుత్వం రెండో సారి ప్రభుత్వంలో అంత వ్యతిరేకత ఎలా పెరిగిందో.. దాన్ని బీజేపీ ఎలా క్యాష్ చేసుకుందో ఒక్క సారి స్టడీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి తాము చేస్తున్న తప్పులేమిటో.. నడవాల్సిన బాట ఏమిటో అర్థమవుతుంది. కానీ కాంగ్రెస్‌కు అలాంటి ఆలోచనలు లేవు. పాత పునాదులు కదిలిపోయాయి.. ఉన్న ఓటు బ్యాంకులు కరిగిపోయాయి.. ప్రత్యామ్నాయ ఓటర్లు ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకత్వం కళ్లు తెరచి, తమ వ్యూహాత్మక అంధత్వాన్ని వీడి, ప్రజాక్షేత్రంలో అసలైన రాజకీయం చేయకపోతే? సుదీర్ఘ చరిత్ర ఉన్న ఈ మహావృక్షం, మోదీ వేసిన రాజకీయంలో శాశ్వతంగా ఓటమి పాలైన ఓ సాధారణ ఆటగాడిగానే మిగిలిపోవడం ఖాయం!

# క్షేత్రస్థాయి ముచ్చెమటలు

విజయవాడ అక్టోబరు 17 లోకల్ పోల్స్ విషయంలో వైఎస్సార్‌సీపీ మునుపెన్నడూ లేనంత నీరసంగా కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వంపై తాము పెద్ద ఎత్తున పోరాడుతున్నామని రంగుల కలలు కంటున్న వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి, క్షేత్రస్థాయి రాజకీయ వాస్తవాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల రేసులో మేయర్, మున్సిపల్ చైర్మన్ పీఠాలపై కేవలం ఎమ్మెల్యే స్థాయి లేదా అంతకంటే బలమైన ముఖ్యనేతలనే అభ్యర్థులుగా నిలబెట్టాలని జగన్ ప్రణాళికలు రచించారు. కూటమిని ఢీకొట్టేందుకు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా ఇంఛార్జీలు అంతా ప్రత్యక్ష బరిలోకి దిగాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అయితే ఆయన పిలుపును ఖాతరు చేస్తూ పోటీకి సిద్ధమని ఒక్కరంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాకపోవడం పార్టీ అగ్రనాయకత్వానికి కోలుకోలేని షాక్ ఇచ్చింది. రాజకీయంగా కీలకమైన ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు కార్పొరేషన్‌లో బరిలో నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ నుంచి ఒక్కటంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అధికారం పోయాక కూటమి ధాటికి తట్టుకుని నిలబడే ధైర్యం లేక, పోరులో ఓటమి ఖాయమని ముందే తేలిపోవడంతో సీనియర్లంతా చేతులెత్తేశారు. నగరాల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలవాల్సిన అగ్రనేతలు కాడిపడేయడంతో, వేరే దారి లేక వైఎస్సార్‌సీపీ ఆఖరి నిమిషంలో ద్వితీయ శ్రేణి నాయకులను, అనామక అభ్యర్థులను ఖరారు చేస్తూ జాబితాలు విడుదల చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇక కనీసం సామాజిక సమీకరణాలైనా కాపాడుకున్నామని చెప్పుకోవడానికి, బీసీలకు, బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించామంటూ వైఎస్సార్‌సీపీ నేతలు సరికొత్త కప్పిపుచ్చే రాజకీయం మొదలుపెట్టారు. ప్రధాన నేతలు పోటీ నుంచి తప్పుకోవడంతో ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు బలవంతంగా కొంతమంది ద్వితీయ శ్రేణి నేతలకు బి-ఫారాలు పంపిణీ చేస్తున్నారు. కానీ, నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు ఈ అభ్యర్థులు నిజంగానే పోటీలో ఉంటారా లేక ఉపసంహరణ బాట పట్టి బరి నుంచి తప్పుకుంటారా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ చివరిదాకా బరిలో నిలిచినా, అది కేవలం నామ్‌కే వాస్తే పోరాటమే తప్ప క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రచారం చేసే శక్తి గానీ, వనరులుగానీ ఆ ద్వితీయ శ్రేణి నేతలకు లేవు. అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగి, సొంత పార్టీ కేడర్‌ను గానీ, ద్వితీయ శ్రేణి నాయకులను గానీ కనీసం పట్టించుకోని జగన్ రెడ్డి విధానాలే ఇప్పుడు ఆ పార్టీకి శరాఘాతంగా మారాయి. మేయర్, చైర్మన్ సీట్లకే గతిలేక అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి దాపురిస్తే, వార్డు స్థాయిలో డివిజన్లలో కూటమి అభ్యర్థులను ఎదుర్కొనే ధైర్యం ఎవరికి ఉంటుంది? యుద్ధరంగానికి సైన్యాన్ని నడిపించాల్సిన సేనాధిపతులే పారిపోతుంటే, ద్వితీయ శ్రేణి నేతలను బలిపశువులను చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆడుతున్న రాజకీయం ఆ పార్టీకి మరింత ఇబ్బందికరమే. ఆర్థిక సాయం చేస్తేనే పోటీ అంటున్న భాగ్యలక్ష్మిఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త వ్యూహాలు ఆ పార్టీని పాతాళానికి తొక్కేస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా జిల్లా రాజకీయ కేంద్రమైన విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ పీఠం కోసం అభ్యర్థుల ఎంపిక ఆయన పలుకుబడి ఎంతటిదో తేల్చేసింది. ప్రధాన నేతలంతా పోటీకి ముఖం చాటేయడంతో చివరికి దిక్కుతోచక మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేరును బలవంతంగా తెరపైకి తెచ్చారు. అయితే నామినేషన్ల పర్వం ముంచుకొస్తున్న తరుణంలో ఆమె చేతులెత్తేయడంతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ తగిలినట్లయింది. నిజానికి విజయవాడ మేయర్ స్థానానికి రాయన భాగ్యలక్ష్మిని బరిలో దించే ఆలోచనే పార్టీ అధిష్టానానికి లేదు. ఎందుకంటే ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టి పోరాడే సత్తా, ఓట్లు రాల్చే బలమైన నాయకత్వం ఆమె వద్ద లేదనే అంచనాతో పెద్దలంతా వేరే పేర్లపై కసరత్తు చేశారు. తొలుత యువనేత దేవినేని అవినాష్‌ను లేదా ఆయన సతీమణిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఆ తర్వాత మాజీ మేయర్ కేశినేని శ్వేతను కూడా సంప్రదించి బతిమలాడి చూశారు. అంతిమంగా తానే జగన్ రెడ్డికి స్వయంగా బంధువునంటూ పార్టీలో సర్వస్వం తానేనని చెలామణి అయ్యే దేవినేని గౌతం రెడ్డి? తన కుమార్తెను బరిలో దించాలని పార్టీ నేతలు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలందరి గడప తొక్కి, కాళ్లబేరానికి వచ్చి మేయర్ రేసులో నిలబడాలని కోరినా ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను పట్టించుకోకపోవడం, ఇప్పుడు ఎన్నికల్లో కూటమి ప్రభంజనాన్ని తట్టుకుని నిలబడే ధైర్యం లేక అందరూ చేతులెత్తేశారు. నేతలందరూ దండం పెట్టి పారిపోవడంతో చేసేది లేక, చివరికి ఎవరికైతే ఇవ్వకూడద అనుకున్నారో అదే రాయన భాగ్యలక్ష్మిని పార్టీ అగ్రనేతలు బతిమలాడి మరీ అభ్యర్థిగా ప్రకటించారు. అయితే ఈ నాటకీయ పరిణామాల మధ్య రాయన భాగ్యలక్ష్మి అకస్మాత్తుగా ప్లేట్ మార్చి వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద చిల్లిగవ్వ లేదని, మీరే అన్నీ సర్ది, డబ్బులు ముందుగా ఇస్తేనే తాను నామినేషన్ వేస్తానని తెగేసి చెప్పినట్లు సమాచారం. తనను అభ్యర్థిగా ఖరారు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే కుదరదని, ప్రచార ఖర్చులన్నీ పార్టీయే భరించాలని ఆమె నేతలను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు కరవై దిక్కుతోచని స్థితిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, భాగ్యలక్ష్మి చేసిన ఈ డబ్బుల డిమాండ్ మింగుడుపడక విజయవాడ రాజకీయం రంజుగా మారింది.

# టఫ్ సీట్లలో టీడీపీ

రాజమండ్రి,,అక్టోబరు 17ఏపీలో స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదిరింది. తొలి విడతలో మొత్తం 17 కార్పోరేషన్లకు జరిగే ఎన్నికల్లో మేయర్ పదవుల విషయంలో సాఫీగా సర్దుబాటు జరిగింది. ఈ మేరకు కూటమి నుంచి కీలక ప్రకటన వెలువడింది. దీని ప్రకారం చూస్తే మొత్తం 17 కార్పోరేషన్లలో జనసేనకు నాలుగు కార్పొరేషన్లు, బీజేపీకి రెండు కార్పొరేషన్లు కేటాయించారు. అంటే మూడవ వంతు అన్న మాట. మిగిలిన రెండు వంతుల సీట్లలో టీడీపీ పోటీ చేయనుంది. మేయర్ అంటే ప్రత్యక్ష పద్ధతిలో గెలవాలి. ఈసారి ఆ నిబంధనతోనే ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మిత్రులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా టీడీపీ పెద్దన్న తరహాలో నిర్ణయం తీసుకుని సీట్ల సర్దుబాటు చేసిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పొత్తులో భాగంగా బీజేపీకి రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్ దక్కాయి. ఈ రెండు చోట్లా కూటమికి క్యాట్ వాక్ గానే రాజకీయ పరిస్థితి ఉందని అంటున్నారు. అలాగే జనసేనకు శ్రీకాకుళం, కాకినాడ, ఏలూరు, విజయవాడ కార్పొరేషన్లు కేటాయింపు చేశారు. వీటిని అన్నింటినీ జనసేన సెంట్ పర్సెంట్ స్ట్రైక్ రేటు తో గెలిచే విధంగా ఇక్కడ ఆ పార్టీ బలంతో పాటు నూరు కూటమి బలం కూడా జమ కానుంది అని అంటున్నారు. ఇక మిగిలిన 11 సీట్లలో టీడీపీ పడనుంది. అలా విశాఖపట్నం, విజయనగరం, మచిలీపట్నం, మంగళగిరి-తాడేపల్లి, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, కర్నూల్, తిరుపతి, చిత్తూరు ఉన్నాయి. ఇందులో ఎక్కువగా దక్షిణ కోస్తా జిల్లాలతో పాటు రాయలసీమలో వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ లో ఎక్కువగా టీడీపీ సీట్లు తీసుకుంది. వైసీపీ బలంగా ఉన్న చోట నేరుగా టీడీపీ బరిలోకి దిగి చాలెంజ్ చేస్తోంది అని విశ్లేషిస్తున్నారు. అలాగే టీడీపీ ఈ సీట్ల విషయంలో ఆచీ తూచీ ఎంపిక చేసిన విధానం ఈ విధంగా కనిపిస్తోంది అని అంటున్నారు. ఇక 17లో పదకొండు సీట్లలో టీడీపీ పోటీ చేయడం ద్వారా కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తోంది అని అంటున్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకమే వైసిపి ఇప్పుడు మళ్లీ చేస్తోంది

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాజమండ్రి ప్రెస్మీట్ నిర్వహించారు. స్థానిక ఎన్నికల సమయంలో వైసీపీ నాయకులు పుంగనూరు, రాయచోటి, ధర్మవరం, తిరుపతి వేదికగా మరోసారి అరాచకాలు సృష్టించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారు. ఎన్నికల నియమావళిని ఏమాత్రం పాటించకుండా, 100 మీటర్ల అవతలే వాహనాలు నిలిపివేయాలని నిబంధనలు చెబుతున్న ఎంపీ పట్టించుకోలేదు. సుమారు 100 మందితో నామినేషన్ కు రావడం సరైన చర్య కాదు. అడ్డుకున్న వాళ్లని వాహనాలతో తొక్కించి ముందుకు వెళ్లిన వైసీపీ నాయకుల దాష్టికం దారుణం. రాయలసీమను రణరంగం చేయడానికి, వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి మళ్ళీ ఫ్యాక్షన్ రెచ్చగొట్టడానికి చూస్తున్నట్లు అర్థమవుతుందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకమే వైసిపి ఇప్పుడు మళ్లీ చేస్తోంది. ఓటమి ముందే పసిగట్టి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా ఎన్నికలను నిలిపివేయాలనే కుట్ర వైసిపి చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు మొదటి రోజే కావాలని వైసిపి ఓ కుట్ర ప్రకారం అరాచకం సృష్టించింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన ఎంపీని పదవికి అనర్హుడిని చేయాలి. ఓట్లు ఎన్నికల సంఘం ఈ విషయాన్ని సుమోటోగా తీసుకొని ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేసి, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలి. ఒక ఎంపీ ఏకంగా కత్తులు కటార్లు పట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం సాధారణ విషయం కాదు. దీన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ఎన్నికల్లో గెలవలేం అని తెలిసే వైసిపి ఈ ఘర్షణలకు తెర తీసింది. తిరిగి బుకాయిస్తూ తన తప్పును కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. బయట ప్రాంతాల నుంచి మనుషుల్ని తీసుకువచ్చి ప్రశాంతంగా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న రాయలసీమను కావాలని రక్తసిక్తం చేస్తున్నారు. ఇది కచ్చితంగా వైసీపీ ఆడుతున్న గేమ్. ఇలాంటి ఆటలు ఆడితే ప్రజలు తగిన విధంగా వైసీపీకి బుద్ధి చెబుతారని అన్నారు.

# చేయి చాచడమేనా ఈ పరిస్థితికి కారణమెవ్వరు

కాకినాడ,అక్టోబరు 17 జనసేన పార్టీ నాయకత్వం చేసిన తప్పిదం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందంటున్నారు జనసేన నేతలు. క్షేత్రస్థాయిలో కొన్నేళ్ల నుంచి పార్టీని బలోపేతం చేయకపోవడంతోనే ఇప్పుడు టీడీపీని సీట్ల కోసం బతిమాలుకోవాల్సి వస్తుందని సోషల్ మీడియా వేదికగా ఆవేదన చెందుతున్నారు. ఎన్నాళ్లు దేహి..అంటామని, శాసించే స్థాయికి ఎదగకుండా చేసిన నాయకత్వం తప్పిదమే ఇప్పుడు రాజీ పడాల్సి వస్తుందని కొందరు బాహాటంగా చెబుతున్నారు. బలమైన సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం లేకుండా కేవలం వ్యక్తిగత ఇమేజ్ లేదా సినిమా గ్లామర్ పైనే ఆధారపడితే రాజకీయ పార్టీలు దీర్ఘకాలంలో నిలదొక్కుకోవడం కష్టమనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో ఉంది. జనసేన పార్టీ ఎదుగుదల, వ్యూహాలు మరియు క్షేత్రస్థాయి బలంపై ద్వితీయ శ్రేణినేతలలో అసంతృప్తి వ్యక్తమవుతుంది. వన్ మ్యాన్ షో చేయడం వల్ల పార్టీ ఎన్నడూ బలోపేతం కాలేదని, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని పెంచుకుంటూనే సీట్ల షేరింగ్ లో కొంత కూటమి పార్టీలపై వత్తిడి తెచ్చేందుకు అవకాశముండేదని నేతలు మధనపడుతున్నారు. నాయకుడి ఇమేజ్ తో... కేవలం నాయకుడి ఇమేజ్ ఎన్నికల్లో తాత్కాలికంగా ఓట్లు రాల్చవచ్చు. కానీ, నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీని నడిపించేందుకు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ అవసరం. ఆ విషయాన్ని జనసేనాని మర్చిపోయారు. పార్టీ పెట్టి దశాబ్దకాలం గడిచిపోయినా నియోజకవర్గాల్లో బలమైన నాయకత్వాన్ని తయారు చేసుకోకపోవడం వల్లనే ఇప్పుడు అవతలి వారిని దేబిరించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్ల నుంచి పదే పదే చెబుతున్నా నాయకత్వం తమ మాటలను పెడచెవిని పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడం లేదని చెబుతున్నా సమన్వయ కమిటీ పేరు చెప్పి మభ్య పెట్టే ప్రయత్నం చేశారని, ఇప్పుడు కూడా లింగమనేని రమేష్, నాదెండ్ల మనోహర్ లను రాయబేరాలకు పంపితే తమకు ఎలా న్యాయం జరుగుతుందని మరికొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. తొలి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్న ఆలోచన లేకపోవడంతోనే ఇప్పుడు చేయి చాచాల్సి వచ్చిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. జనసేనకు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బలమైన కమిటీలు లేకపోతే, ఎన్నికల సమయంలో ఓట్లను పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లడం కష్టమవుతుంది. పవన్ కళ్యాణ్ తన ప్రజాకర్షణతో యువతను బాగా ఆకట్టుకోగలిగినప్పటికీ, నిరంతర రాజకీయ పోరాటాలు, స్పష్టమైన మేనిఫెస్టో మరియు ప్రజా సమస్యలపై నిలకడైన వైఖరి మాత్రమే పార్టీని ప్రత్యామ్నాయ శక్తిగా మారుస్తాయి. గత ఎన్నికల అనుభవాలు, ప్రస్తుతం అధికారంలో భాగస్వామిగా ఉన్న పరిస్థితులను బట్టి జనసేన తన సంస్థాగత నిర్మాణాన్ని ఎంతవరకు బలోపేతం చేసుకుంటుందనే దానిపైనే ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయకుండా ఉంటే ఇక భవిష్యత్ లో శాసనసభ ఎన్నికల్లో అధిక స్థానాలను ఎలా దక్కించుకుంటామని, అప్పుడు కూడా ఇదే ఫార్ములాను అవలంబించే అవకాశముందని అంటున్నారు. ఈ పరిస్థితి రావడానికి ప్రధాన కారణం పవన్ కల్యాణ్ వ్యవహార శైలి మాత్రమేనని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 175 స్థానాలకు గాను జనసేన 21 స్థానాల్లో పోటీ చేసింది. అదే ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో శాపంగా మారిందని, అప్పుడు వ్యూహన్న జనసేనానిని అదే ఫార్ములాతో టీడీపీ సర్ది చెప్పే ప్రయత్నం చేస్తుందని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. మొత్తం తప్పంతా పవన్ కల్యాణ్ దేనన్న భావన నేతల్లో వ్యక్తమవుతుంది.

# శ్రీశైలం సాక్షి గణపతి వద్ద ఎలుగుబంటి సంచారం

ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంలో వన్యప్రాణుల సంచారం కలకలం రేపుతోంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతం మధ్య వెలసిన ఈ పుణ్యక్షేత్రంలో భక్తులు అత్యంత పవిత్రంగా భావించే సాక్షి గణపతి ఆలయ సమీపంలో ఓ ఎలుగుబంటి ప్రత్యక్షమైంది. రాత్రి వేళలో రోడ్డుపై హల్‌చల్ చేసిన ఈ వలుగుబంటిని చూసి స్థానికులు, భక్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. వీడియో వైరల్.. వాహనదారుల్లో వణుకుసాక్షి గణపతి ఆలయ ప్రాంతంలో సంచరించిన ఎలుగుబంటిని కొందరు వాహనదారులు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. రాత్రి సమయాల్లో శ్రీశైలం ఘాట్ రోడ్లు మరియు అటవీ మార్గాల్లో ప్రయాణించే ప్రయాణికులు ఈ వీడియో చూసి ఆందోళన చెందుతున్నారు. ఆహార వేటలోనే జనావాసాల వైపునకు?శ్రీశైలం చుట్టూ ఉన్న నల్లమల అడవులు ఎలుగుబట్లు, చిరుతలు, పులులు వంటి అనేక వన్యప్రాణాలకు ఆవాస కేంద్రం. అయితే, వేసవి లేదా శీతాకాల వాతావరణ మార్పుల కారణంగానో, లేక ఆహారం, తాగునీటి అన్వేషణలో భాగంగానో ఈ ఎలుగుబంటి అటవీ సరిహద్దు దాటి సాక్షి గణపతి ఆలయ ప్రాంతం వరకు వచ్చి ఉంటుందని అటవీ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

అటవీ శాఖ హెచ్చరికలు ? భక్తులకు కీలక సూచనలు:ఎలుగుబంటి సంచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు శ్రీశైలానికి వచ్చే భక్తులకు మరియు స్థానికులకు కొన్ని ముఖ్యమైన హెచ్చరికలు జారీ చేశారు: ద్విచక్ర వాహనాలు, కార్లలో రాత్రి వేళల్లో అటవీ మార్గాల గుండా ప్రయాణించేవారు తగు జాగ్రత్తలు పాటించాలి. కాలినడక భక్తులు అప్రమత్తంగా ఉండాలి: కాలినడక మార్గాల్లో ప్రయాణించే భక్తులు ఒంటరిగా వెళ్లకుండా గుంపులుగా నడవాలని సూచించారు. ఎలుగుబంటి కంటపడితే ఎటువంటి సాహసాలకు పాల్పడకుండా, దానికి దూరంగా ఉండాలని, సెల్ఫీలు లేదా ఫొటోల కోసం దగ్గరకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. అటవీ శాఖ సిబ్బంది ఆ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారని, ఎలుగుబంటి సురక్షితంగా తిరిగి దట్టమైన అడవిలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు వెల్లడించారు. శ్రీశైలం యాత్రకు వచ్చే భక్తులు అటవీ ప్రాంతాల్లో ప్రయాణించేటప్పుడు అధికారుల సూచనలను పాటిస్తూ, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేయడమైనది.

## అనారోగ్య సమస్యల కారణంగా ఆత్మహత్య

హైదరాబాద్ పాతబస్తీ హైదరాబాద్‌లోని హుస్సేనీ ఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దారుణమైన ఆత్మహత్య ఘటన చోటుచేసుకుంది. హుస్సేనీ ఆలం ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీమ్ ఉద్దీన్ (50) అనే వ్యక్తి, తన వద్ద ఉన్న లైసెన్స్ కలిగిన తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ముగ్గురు కుమారులు ఉన్నారు;

# పండుగల నేపథ్యంలో ఆర్టీసీ సేవలు

### ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై మంత్రి పొన్నం సమీక్ష

హైదరాబాద్‌బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని మంత్రిపొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పండుగల నేపథ్యంలో ఆర్టీసీ చేపట్టిన ప్రత్యేక బస్సుల నిర్వహణ, ప్రయాణికుల రద్దీ నియంత్రణ, ఇతర ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నాను. ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడీలు, రీజినల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలను మంత్రి శనివారం సమీక్షించారు. బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ఈ మూడు రోజులు బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, రద్దీకి అనుగుణంగా అవసరమైన బస్సులను అందుబాటులో ఉంచాలని సూచించాను. ఏయే మార్గాల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉందో ఎప్పటికప్పుడు గుర్తించి, ఆయా రూట్లలో అదనపు బస్సులను నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దసరా పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నాం. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రత్యేక బస్సుల నిర్వహణ చేపట్టాం. ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే బస్టేషన్లలో అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, బస్సుల లభ్యత, రాకపోకల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బస్టేషన్లలో తాగునీరు, విశ్రాంతి వసతులు, పారిశుధ్యం, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాను. ప్రయాణికుల అవసరాలను గుర్తించి తక్షణవే స్పందించాలని, రద్దీ నియంత్రణలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దసరా పండుగ ముగిసిన అనంతరం ప్రయాణికులు ఒకేసా తిరుగు ప్రయాణం చేసే అవకాశం ఉన్నందున, రద్దీని ముందుగానే అంచనా వేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# ఆరుతడి పంటల సాగుతో కరువు ముప్పును అధిగమించాలి



భూపాలపల్లి జిల్లా 17 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సెగ్గం శిరీష కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించి, ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, వ్యవసాయ రంగంపై వాటి ప్రభావం, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల ఎంపిక చేసుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. పెసలు, మినుములు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను నేల స్వభావం, వర్షపాతం, నీటి లభ్యత ఆధారంగా సాగు చేయడం ద్వారా పెట్టుబడి ఖర్చులు, నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుపై వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.నీటి వృథాను అరికట్టడం, వర్షపు నీటిని సంరక్షించడం, పశువులకు తగినంత తాగునీరు అందించడం వంటి అంశాలపై పాటలు, మాటలు, కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ, వ్యవసాయ శాఖ అందించే సూచనలు పాటించడం ద్వారా కరువు పరిస్థితుల్లో పంట నష్టాలను తగ్గించుకోవచ్చని కళాబృందం సభ్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సెగ్గం శిరీష, పులి రాధిక, కాస స్వాతి, ఆత్మకూరి మహేందర్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఒనపాకల కుమార్ పాల్గొని కళాజాత ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు.

## శ్రీ మణికంఠ సాయినగర్ కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### కాలనీ అధ్యక్షుడిగా పెంచలరెడ్డి నరుమంచి కాలనీ అభివృద్ధికి అజయ్ యాదవ్ హామీ.. కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి



బోడుప్పల్,అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : శ్రీ మణికంఠ సాయినగర్ కాలనీ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాలనీ అధ్యక్షుడిగా పెంచలరెడ్డి నరుమంచి, ఉపాధ్యక్షులుగా కె.వెంకట్రామ్ రెడ్డి, హెచ్.చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శిగా డి.శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బి. సుధాకర్,జి.వెంకన్న,కోశాధికారిగా టి.అశోక్ రెడ్డి,సహాయ కోశాధికారిగా ఎస్.వేణుగోపాల్ గుప్తా,ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. విష్ణు,కార్యవర్గ సభ్యులుగా బి. వెంకన్న,ఎం.సూర్యనారాయణ, ఎం.తిరుపతి రెడ్డి,వి. శ్రీనివాసరావు,జి.శ్రీనివాసరావు,జి. సీతారాం,సింగారం శ్రీనివాస్ ఎంపికయ్యారు.నూతన కమిటీ సభ్యులు,కాలనీ మహిళా సభ్యులు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.కాలనీలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని,భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు.స్పందించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కాలనీకి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని తెలిపారు.కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ సమిష్టిగా కృషి చేయాలని, స్థానికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఈ సందర్భంగా చర్చించారు.కాలనీ అభివృద్ధికి సహకరిస్తామని మాజీ మేయర్ హామీ ఇవ్వడంతో నూతన కమిటీ సభ్యులు,మహిళా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చెంగిచెర్ల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా రాపోలు ఉపేందర్

### నియామక పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఉపాధ్యక్షుడిగా రాపోలు ఉపేందర్‌కీలక బాధ్యతలు అప్పగించారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా ఆయనను నియమిస్తూ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రాపోలు ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చెంగిచెర్ల డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేశారు.

# ఆయుష్ మిషన్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు

### దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు స్వీకరిస్తారు. డాక్టర్ రాఘవేంద్ర రావు.

భూపాలపల్లి జిల్లా 17 అక్టోబర్ (విజన్ ఆంధ్ర)జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కింద ప్రజారోగ్య కార్యక్రమం అమలులో భాగంగా మొత్తం 10 ఉద్యోగాలను పొరుగు సేవల (ఔట్‌సోర్సింగ్) ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డా రాఘవేంద్ర రావు తెలిపారు.

ఈ నియామక ప్రక్రియను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. వివిధ కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటికి చెల్లించే నెలవారీ వేతనాలు, విధుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.లిపోస్టుల వివరాలు, వేతనాలుఆయుష్ వైద్యాధికారులు:

4 పోస్టులు -- ఒక్కొక్కరికి నెలకు రూ.40,000.

ఫార్మసిస్ట్: 1 పోస్టు -- నెలకు రూ.15,000.

యోగా శిక్షకుడు: 1 పోస్టు -- నెలకు రూ.28,000.

బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలు (మల్టీ పర్పస్ వర్కర్స్): 3 పోస్టులు -- ఒక్కొక్కరికి నెలకు రూ.15,000.

సైకోసోషియల్ కౌన్సిలర్: 1 పోస్టు -- అవసరమైనప్పుడు సేవలు అందించే ప్రాతిపదికన ఒక్కో సందర్శనకు రూ.500 చొప్పున చెల్లిస్తారు. సంవత్సరానికి గరిష్టంగా 200 సందర్శనల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. లివయోపరిమితిలిఅభ్యర్థులు 01.07.2026 నాటికి కనీసం 18 సంవత్సరాలు, గరిష్టంగా 44 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి వయోపరిమితిలో సడలింపులు వర్తిస్తాయని తెలిపారు.లిదరఖాస్తు విధానం, సమర్పణ వివరాలులి:అర్హత మరియు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనాలో పూర్తి వివరాలు నమోదు చేసి, సంబంధిత విద్యార్హతలు, అనుభవానికి సంబంధించిన ధ్రువపత్రాలు, ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు ఫొటో తదితర అవసరమైన పత్రాలను జతచేసి దరఖాస్తు సమర్పించాలిఅభ్యర్థులు దరఖాస్తులను స్వయంగా కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్ రూము నంబర్ జి5, భూపాలపల్లి 506169 ఆయుష్ విభాగంలో సమర్పించవచ్చని, చిరునామాకు చేరేలా పంపించాలని సూచించారు.అర్హతలు, ఇతర నియామక నిబంధనలు మరియు పూర్తి వివరాల కోసం అభ్యర్థులు సంబంధిత నియామక ప్రకటనను పరిశీలించాలని, నిర్ణీత గడువులోగా అన్ని అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తులు సమర్పించాలని డాక్టర్ రాఘవేంద్రరావు సూచించారు.

## కారుణ్య నియామకం క్రింద ఆరుగురికి నియామక పత్రాలు...జిల్లా కలెక్టర్ కె.హరిత



అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి 17:(విజన్ ఆంధ్ర)కారుణ్య నియామకం క్రింద జిల్లాలోని ప్రభుత్వ శాఖలలో ఆరుగురికి నియామక పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్ లతో కలిసి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులుగా పనిచేసి వివిధ కారణాల వలన మరణించిన వారి స్థానములో వారి కుటుంబ సభ్యులలో ఒకరిని కారుణ్య నియామకం క్రింద నియమించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని వివిధ శాఖలలో జూనియర్ అసిస్టెంట్లుగా, మరో ముగ్గురిని వివిధ శాఖలలో కార్యాలయ సబార్డినేట్ లుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణ ఉప పాలనధికారి జాస్తిన్ జోయల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్, కారుణ్య నియామక అభ్యర్థులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధికి ఐటీ టవర్ల ఏర్పాటుకు కృషి చేస్తాం: మంత్రి దుద్దిళ్ల

### భద్రకాళి అమ్మవారి రథాన్ని ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే నాయిని పద్మాక్షి, భద్రకాళి, వేయిస్తంభాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర)వరంగల్, హనుమకొండ నగరాలకు ఐటీ టవర్ల ఏర్పాటు కోసం అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించి, రానున్న రోజుల్లో ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరంలో పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలో నిర్వహించిన ట్రై సిటీస్ హాఫ్ మారథాన్ (ఎడిషన్-2)ను ప్రారంభించిన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి నగరంలోని ప్రముఖ ఆలయాలను సందర్శించారు. తొలుత శ్రీ పద్మాక్షి అమ్మవారిని దర్శించుకుని హోమపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి శ్రీమతి నాయిని నీలిమా రాజేందర్ రెడ్డి కూడా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.వరంగల్ నగరానికి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటిచెప్పే శ్రీ భద్రకాళి అమ్మవారి రథ నిర్మాణ పనులు పూర్తికావడంతో, ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథాన్ని ముందుకు లాగి ప్రారంభించారు. మాడవీధుల్లో ఊరేగింపునకు సిద్ధమైన అమ్మవారి రథం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు.అనంతరం ప్రముఖ శైవక్షేత్రమైన వేయిస్తంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి వద్ద కూడా పూజల్లో పాల్గొన్నారు. వరంగల్ నగరం చారిత్రక కట్టడాలు, ప్రాచీన ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయమని మంత్రి తెలిపారు. ఈ ప్రాంత వారసత్వ సంపదను కాపాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు వరంగల్, హనుమకొండ నగరాల్లో ఐటీ టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అధికారులు, ప్రధాన అర్చకులు, పురోహితులు మంత్రికి, ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలు అందించారు.

## చెంగిచెర్ల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా రాసాల కుమార్ యాదవ్

### నియామక పత్రం అందజేసిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



బోడుప్పల్, అక్టోబరు 17 (విజన్ ఆంధ్ర): చెంగిచెర్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా రాసాల కుమార్ యాదవ్ నియమితుల య్యారు.ఈ మేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ చెంగిచెర్లలో కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తానన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## నూతన జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఏ సేవలు ప్రారంభం, జిల్లా రవాణా శాఖ అధికారి ఇమ్రాన్ అహ్మద్,



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 17నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో నూతనంగా నిర్మించి ఇటీవలే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాక ర్ చేప్రారంభించిన నూతనజిల్లారవాణాశాఖకార్యాలయంలో ఆర్టీఏ సేవలు శుక్రవారం నుంచి ప్రారంభమైనట్లు జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ తెలిపారు. నూతన కార్యాలయం నుంచి రవాణా శాఖకు సంబంధించిన సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజలకు రవాణా శాఖసేవలను మరింత చేరువ చేయడంతోపాటు, వాహనదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో నూతన కార్యాలయాన్ని శుక్రవారం నుండి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతమైన కొల్లాపూర్ చౌరస్తా వద్ద, కలెక్టరేట్ సమీపంలో కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల నాగర్ కర్నూలు జిల్లా నలుమూలల వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు కార్యాలయాన్ని చేరుకోవడంసులభతరమవుతుందని ఆయన తెలిపారు.రవాణా శాఖకు సంబంధించిన పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన రవాణా శాఖ పనులు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్లు తదితర సేవల కోసం నూతన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. సంబంధిత సేవలను పొందేందుకు అవసరమైన పత్రాలతో కార్యాలయానికి రావాలని సూచించారు.నూతన కార్యాలయంలో ఆర్టీఏ సేవలు ప్రారంభం కావడంతో జిల్లా ప్రజలకు రవాణా శాఖ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురావడంజరిగిందన్నారు. ప్రజలు,వాహనదారులు ఈసౌకర్యాన్నివినియోగించుకొని తమ రవాణా శాఖ సంబంధిత పనులను సకాలంలో పూర్తి చేసుకోవాలని జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ కోరారు

## విద్యార్థులకు 'ది జర్నీ ఆఫ్ ఎ గ్రెయిన్' కళా పోటీ




హైదరాబాద్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : వ్యవసాయ ప్రక్రియలపై తెలంగాణ విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో వజ్రతేజ రైస్ క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ త్వరలో ప్రారంభించనున్న బీజమ్ బియ్యం బ్రాండ్ ఆధ్వర్యంలో 'ది జర్నీ ఆఫ్ ఎ గ్రెయిన్' పేరుతో రాష్ట్రవ్యాప్త కళా ప్రచారం నిర్వహిస్తున్నట్లు వజ్రతేజ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ హనుమాన్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి తోకలసి ఆయన మాట్లాడుతూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థులు వరి సాగు దశలను చిత్రాల ద్వారా ఆవిష్కరించే ఈ పోటీలో పాల్గొనేందుకు అక్టోబర్ 31 చివరి తేదీగా నిర్ణయించిన్నట్లు తెలిపారు. మొదటి ముగ్గురు విజేతలకు రూ.20 వేలు, రూ.10 వేలు, రూ.8 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్‌కు తీవస్త్రఅరితీథ్‌ఆశీఅ.ఎవవయిఖఎ.ఎశీ.అఅను సంప్రదించాలని సూచించారు.

## దసరా ఉత్సవాలు.. అలంపూర్ జోగుళాంబ అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ

అలంపూర్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామివార్లకు కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పట్టువస్త్రాలను సమర్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి, స్వామివారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగాలని, ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలతో వినూత్న దీక్ష

### తమ డిమాండ్లు నెరవేర్చాలంటూ కలెక్టరేట్ ముందు 5 రోజులుగా దీక్ష చేస్తున్న ఉద్యోగులు. బీసీ జేఏసీ సంఘాల మద్దతు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. బడితల రమేష్. డిమాండ్



భూపాలపల్లి జిల్లా 17 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) వివిధ రాష్ట్రాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల రెగ్యులరైజేషన్ సాధ్యం అయినప్పుడు మన తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. వీరికి మద్దతుగా ఈరోజు బీసీ సంఘాల మద్దతుఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్, బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి సముద్రాల తిరుపతి మాట్లాడుతూ, చీఎవీ ఉద్యోగులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు బీసీ సంఘాల తరఫున మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మరియు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చిత్రపటాలను మెడలో వేసుకొని వినూతర నిరసన తెలిపారు. దీనికి కొంతమంది ఉద్యోగులు వారి ముందు విస్తరి ప్లేట్లలో కరపత్రాలు చూపిస్తూ భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు.ప్రధాన డిమాండ్లు:- చీఎవీ ఉద్యోగులను అందరినీ క్రమబద్ధకరణ చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100% గ్రహస్యాలు చెల్లించాలని, అవుట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి ఎన్ హెచ్ ఎఫ్ ఉద్యోగులందరికీ స్టేట్ హెల్త్ సొసైటీ (ాఆ ) లోనే కొనసాగించే వారికి (ూ్ాూాఆ ) ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలి, ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో ఎన్ హెచ్‌ఉ ద్యోగులకు (2022 నుండి ) 5 శాతం ఇంక్రిమెంట్ మరియు 8% రాయల్టీ బోనస్ ఇవ్వాలి, ప్రతి ఎన్హెచ్ఎం ఉద్యోగికి ఉద్యోగ భద్రతతో పాటు ఈ హెచ్.ఎస్/ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి, పెండింగ్లో ఉ న్న తొమ్మిది నెలల పిఆర్సి మరియు ఏరియర్స్ ను తక్షణమే విడుదల చేయాలి. జి ఓ నెంబర్ 60 మరియు 1195 ప్రకారం తక్షణమే పెంచిన వేతనాలు చెల్లించాలి అదేవిధంగా తగిన వారికి పూర్వ వేతనం చెల్లించాలి, అంటూ గత 5 రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు.

## ఆపరేషన్ కవచ్ తనిఖీల్లో కంచన్‌బాగ్ రౌడీషీటర్ అదుపులోకి

### 170 వాహనాల తనిఖీ, 18 కేసులు నమోదు

హైదరాబాద్: హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ కవచ్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు అర్ధరాత్రి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. షాహీన్ నగర్ మెయిన్ రోడ్డుపై చేపట్టిన ఈ తనిఖీల్లో మొత్తం 22 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.జాయింట్ సీపీ, షంషాబాద్ జోన్ డీసీపీ, ఆదిబట్ల ఏసీపీ, బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. నాగరాజు పర్యవేక్షణలో ఎస్ఐ ఎం.ఎస్.ఆర్.వి. ప్రసాద్, ఎస్ఐ ఎం. నవీన్ కుమార్,

# తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆఫీసు కూలుస్తామనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (MRPS) రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్



భూపాలపల్లి జిల్లా 17 అక్టోబర్ (విజన్ ఆంధ్ర) రోడ్డు విస్తరణ పేరట సింగరేణి ఉద్యోగులసంఘం కార్యాలయాన్ని కూల్చే కుట్ర జరుగుతుందిఈరోజు భాతల రాజు భవన్ టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో చంద్రమౌళి మాదిగఅంబేద్కర్ సెంటర్ నుండి కృష్ణ కాలనీ వరకు ఆ ప్రాంతంలో అభివృద్ధిలో భాగంగా ఎస్పీ ఆఫీస్ మున్సిపల్ ఆఫీస్ కోర్టు వివిధ ఆఫీసులు నిర్మాణంలో ఉన్నాయి. అటువైపు ఏమో 80 , పీట్ల రోడ్డు తీస్తున్నారు అందులో కూడా 10 ఫీట్లు తగ్గించారు కేవలం 70 ఫీట్ల రోడ్డు వేస్తున్నారు హనుమకొండ టు కాళేశ్వరం వరకు ఆ రోడ్డు కేవలం 100 ఫీట్లు మాత్రమే ఉందిఅంబేద్కర్ సెంటర్ నుండి బస్ డిపో మరియు ఓసి టు అది కొద్ది రోజులైతే బందు అయో గాని ఇటువైపు 200 ఫీట్ల రోడ్డు ఎందుకు ఇందులో అంతరాయం ఏంటి సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయాలుఊజుఖ దీమీ ు+దీఖూ మీ అభివృద్ధికి ఏమాత్రం అడ్డుగా లేవు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక్కసారి ఆలోచించండి.గత ప్రభుత్వం తన ప్రణాళికలో కార్మిక సంఘాల ఆఫీసుల ముందు రోడ్డుకు అటువైపు40, ఫిట్లు రోడ్డుకు ఇటువైపు 40, పీట్ల రోడ్డు కోసం సర్వే చేసి పెట్టారు ప్రజా పాలన పేరుతో ఆఫీసులను కూల్చడం న్యాయమాముఖ్యంగా మీరు ఎమ్మెల్యేగా గెలవడానికి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ అనేక దపాలుగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మీ గెలుపు కోసం మీటింగ్ లు పెట్టిన సందర్భాలు ఉన్నాయి ఆ మీటింగ్లకు తమరు కూడా హాజరయ్యారు మీ గెలుపు కోసం తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం మరియు వివిధ ప్రజా సంఘాలు కుల సంఘాలు నివాసి సంఘాలు అనేక కృషిచేసి మిమ్మల్ని గెలిపించుకోవడం జరిగింది అది మర్చిపోయి మీరు పదేపదే తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘాన్ని కూలుస్తామని మాట్లాడుతున్నారు ఇది మీకు ఏ మేరకు సమంజసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు

మీరు ప్రజల వైపు చేస్తున్న పోరాటాలు మరిచిపోయారా అన్నారు.ఇప్పటికే తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయాన్ని కూల్చోద్దని తేదీ,9-10-2026 న హైదరాబాదు ప్రజాభవన్లో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో కలిసి భూపాలపల్లి జరుగుతున్న ఆఫీసుల కూల్చివేతలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దానికి తను సానుకూలంగా స్పందిస్తూ ఫీస్ కూల్చకుండా చూస్తానని ఎమ్మెల్యే తో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది భూపాలపల్లి శాసనసభ్యులైనా గండ్ర సత్యనారాయణ రావు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి 200 ఫీట్ల వెడల్పు రోడ్డు తీస్తామని ఆఫీసులను కొల్లగొడతామని మాట్లాడడం అది ఏ మేరకు సమంజసం ఎమ్మెల్యే పునర్ ఆలోచించాలని మానవత దృక్పథంతో ఆలోచించండిఈ కార్యక్రమంలో దోర్నాల రాజేందర్ మాదిగ , అంతడూపుల సురేష్ మాదిగ, చంటి మాదిగ , మెరుపటి అశోక్ మాదిగ,దోర్నాల భరత్ మాదిగ బోనపాకల కుమార్ మాదిగ, కొప్పుల సతీష్ మాదిగ, కల్లపల్లి తిరుపతి మాదిగ, సదరం రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ౨ పాలెం వెంకన్న ఆలయంలో వైభవంగా అమ్మ వారి పూజలు



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 17బిజినెపల్లి మండలం పాలెం గ్రామంలో గల అలివేలు మంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో దుర్గా పూజలు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, శ్రీ పద్మావతి మాతృమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు . శనివారం అమ్మవారిని శ్రీ లక్ష్మీ దేవిగ అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాజి ఎంపిపి. శ్రీనివాస్ గౌడ్, సుమలత దంపతులు, రామ్మోహన్ రెడ్డి, మంజుల దంపతులు , సోమశిల శారద, ఆధ్వర్యలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పూజారి జయంత్ ఆధ్వర్యంలో వీరికి ఆశీర్వాదాలు అందచేశారు. సాయంత్రం కుంకుమార్చన , అనంతరం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు జి. వెంకటేష్, వినయ్ కుమార్,సన్నీ,నాగిరెడ్డి,తేజ,శశాంక్, నితీష్,జశ్వంత్, వినయ్,శ్రీను, పూసల మోహన్, సాయి గౌడ్ మరియు పద్మావతి మాతృమండలి సభ్యులు రాజేశ్వరి, యాదమ్మ శారద,అరుణ, మంజుల, పుష్పలత, రాజేశ్వరి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.ఫోటో –: 1 . లక్ష్మి దేవి అవతారం లో అమ్మవారు.2. పూజలో పాల్గొన్న మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్ దంపతులు. 3. కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల రాజకీయ డ్రామాలు ఆపండి

### అయిజ పట్టణ అభివృద్ధిలో పోటీ పడండి.. అంయిజ ప్రజలకు చ్చిన హామీలు త్వరగా నెరవేర్చండి..లేదా ప్రజలు తరిమి కొడతారు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి





యిజ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర )జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రామచంద్రారెడ్డి పత్రికా సమావేశంలో మాట్లాడుతూబిఆర్ఎస్ ఉ కాంగ్రెస్ నాయకులు గత మూడు నాలుగు రోజుల నుండి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేస్తూ రాజకీయ డ్రామాలు ఆడుతూ పబ్బం గడుపుకుంటున్నారు. ముఖ్యంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నరు.పట్టణంలో పలు సమస్యలు ఉన్న పట్టించు కోవడం లేదని విమర్శించారు.

గత పది సంవత్సరాల క్రితం గురుకుల పాఠశాల అయిజ పేరు మీద ఎర్రవల్లి ఎక్స్ రోడ్డులో నడుస్తున్నది దాని గురించి కనీసం ప్రస్తావన లేదు.ఇటీవల అయిజ శాంక్షన్ అయినా కోర్టు గద్వాలలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు దాని ప్రస్తావన లేదు.ప్రతి ఏటా ఫైర్ స్టేషన్ లేకపోవడం వలన ప్రజల కోట్లాది రూపాయల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి దాని గురించి ఊసే లేదు.పట్టణంలో డిగ్రీ కళాశాల కావాలని విద్యార్థులు రోడ్లు ఎక్కితే కూడా దానిపై చలనం లేదు.ఏటా ఆర్టీసీ బస్టాండ్ లో అద్దెరూపేనా కోట్లాది రూపాయలు వచ్చిన కనీస సౌకర్యాలు లేకపోయినా వాటిని పట్టించుకోరు. గత 4 సంవత్సరాల క్రితం 30 పడగల ఆసుపత్రి కనీసం నిర్మాణం సాగడం లేదు దానిపై ఊసే లేదు. యువతకు క్రీడా ప్రాంగణం లేదు , పార్కు లేదు దానితోపాటు నూతన మునిసిపల్ భవనం కోసం 12 సంవత్సరాల క్రితం డబ్బులు వచ్చిన ఆ సమస్య కూడా ముందరికి వెళ్లడం లేదు.ముఖ్యంగా ఏళ్ల తరబడి రెవెన్యూ డివిజన్ చేయాలని ఎన్నో పోరాటాలు చేస్తున్న దానిని కూడా ఇరుపాటీలు పట్టించుకోవడం లేదు.మా విషయానికొస్తే త్వరలో జరగబోయే డీలిమిటేషన్ లో మన అయిజ ను తప్పకుండా అసెంబ్లీ నియోజకవర్గం డీకే అరుణమ్మ సహకారంతో తప్పకుండా చేస్తామని వారు హామీ ఇచ్చారు.కాబట్టి అయిజ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరం పోరాటం ద్వారా సాధించుకుందాం అని వారు పిలుపునిచ్చారు. పట్టణ ప్రజలు రాజకీయ పార్టీల నాయకులను విశ్వసించరని హెచ్చరించారు. ప్రజల కోపాగ్నిలో రాజకీయ నాయకుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది, ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకు పోసుకునే ఆలోచనలు మాని పట్టణ అభివృద్ధి పై దృష్టి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అయిజ పట్టణ అధ్యక్షులు తెలుగు నర్సింహ,మండల అధ్యక్షులు గోపాలకృష్ణ , ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న నాయకులు ప్రదీప్ స్వామి లక్ష్మణ్ గౌడ్, భీమన్న శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

ఖమ్మందసరా సెలవులకు ఇంటికొచ్చి తల్లిదండ్రుల ముందే యువకుడు కుప్పకూలి మృతిచెందాడు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధి గండగలపాడులో విషాద ఘటన చోటు చేసుకుంది. పదో వార్డు కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, విజయ దంపతులకు కుమార్తె కీర్తి, కుమారుడు రాఘవ, హైదరాబాద్లోని ఓ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతూ.. పండగ సెలవులకు రెండ్రోజుల క్రితమే ఇంటికొచ్చాడు.

## శ్రీశనేశ్వర స్వామికి వైభవంగా తిలతైల అభిషేక పూజలు

### పరమశివునికి రుద్రాభిషేకాలు



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 17శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం సప్తమి అష్టమి మూలా పూర్వాషాఢ నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి. శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలునిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శనిగ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు,దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీచేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఏపి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన -- కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి







అలంపూర్ అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర బ్యూరో)శుక్రవారం దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి శనివారం అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ శ్రీశ్రీ జోగులాంబ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ సిరి కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు విఘ్నేశ్వర స్వామికి అభిషేకం చేశారు.అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,పట్టు వస్త్రాలు సమర్పించారు.అర్చకులు అమ్మవారి ప్రసాదం,శేషవస్త్రాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.

## నేటి పొదుపే రేపటి ఆర్థిక భరోసా

### ప్రతి కుటుంబం పొదుపును అలవాటుగా మార్చుకొని ఆర్థికంగా స్థిరపడాలి గ్రామీణ బ్యాంకు ప్రత్యేక డిపాజిట్ పథకాల కరపత్రాన్ని విడుదల చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రజలు తమ ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపు చేయడం ద్వారా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక భరోసా పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న ప్రత్యేక ఫిక్స్డ్ డిపాజిట్ పథకాల వివరాలతో రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి కుటుంబం పొదుపు అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు.బ్యాంకులు అందిస్తున్న డిపాజిట్ పథకాలపై అవగాహన కలిగి ఉండి,తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా సరైన పథకాన్ని ఎంచుకోవాలని తెలిపారు.తెలంగాణ గ్రామీణ బ్యాంకు రూ.1 లక్ష డిపాజిట్పై 1,000 రోజుల ఫిక్స్డ్ డిపాజిట్ పథకంలో సాధారణ ఖాతాదారులకు 7.50 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.00 శాతం వార్షిక వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా, 444 రోజుల ఫిక్స్డ్ డిపాజిట్ పథకంలో సాధారణ ఖాతాదారులకు 7.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.90 శాతం వార్షిక వడ్డీ రేట్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఈ ప్రత్యేక డిపాజిట్ పథకాలపై మరింత సమాచారం అందించేందుకు తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొత్త బస్టాండ్ సమీపంలో, రిజిస్ట్రేషన్ ఆఫీస్ రోడ్డులో,ఎస్వీ టిఫిన్ సెంటర్ పక్కన అందుబాటులో ఉందని తెలిపారు. ఆసక్తి గల ఖాతాదారులు మరిన్ని వివరాల కోసం 9247543618 నంబర్ను సంప్రదించి పథకాల వివరాలను తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.డిపాజిట్ చేసే ముందు బ్యాంకు అధికారులను సంప్రదించి తాజా వడ్డీ రేట్లు, నిబంధనలను నిర్ధారించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా బ్యాంకింగ్ సేవలు,డిపాజిట్ పథకాలపై అవగాహన కల్పించేలా బ్యాంకు అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వైభవ్,అసిస్టెంట్ మేనేజర్ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైస్ మిల్లులపై విజిలెన్స్ మెరుపు దాడులు

### సీఎంఆర్ ధాన్యం అక్రమాలపై అధికారుల సీరియస్



గద్వాల అక్టోబర్ 17( విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో పలు రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు చేపట్టినట్లు సమాచారం. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ధాన్యం నిల్వలు, బియ్యం అప్పగింతల్లో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో అధికారులు తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోందికోట్ల రూపాయల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు సమాచారం. జిల్లాలోని పలు మిల్లుల్లో ధాన్యం నిల్వలు, రికార్డులు, ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యం వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.విజిలెన్స్ దాడుల నేపథ్యంలో కొందరు మిల్లు యజమానులు అందుబాటులో లేకుండా పోయినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తనిఖీల్లో వెల్లడయ్యే వాస్తవాలు, ధాన్యం నిల్వల్లో తేడాలు, బాధ్యులపై తీసుకునే చర్యలపై స్పష్టత రావాల్సి ఉందివిజిలెన్స్ తనిఖీలతో రైస్ మిల్లుల వర్గాల్లో కలకలం నెలకొంది. అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపడితే సీఎంఆర్ వ్యవహారంలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది...

## మిర్చి రైతులకు 18 గంటల విద్యుత్ సరఫరా రైతుల విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు



కాగజ్నగర్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల, చింతలమానేపల్లి మండలాల్లో మిర్చి సాగు చేస్తున్న రైతులకు రోజుకు 18 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు అంగీకారం లభించిందని సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఇటీవల మిర్చి సాగు చేస్తున్న రైతులతో నిర్వహించిన సమావేశంలో పంటకు అవసరమైన విద్యుత్ సరఫరాపై రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. పగటిపూట 12 గంటలు, రాత్రిపూట 6 గంటలు కలిపి మొత్తం 18 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. రైతుల విజ్ఞప్తిపై స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని ఉత్తర తెలంగాణ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ సీఎండీ వరుణ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సీఎండీతో మాట్లాడగా, మిర్చి రైతులకు పగటిపూట 12 గంటలు, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 4 గంటల వరకు మరో 6 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు అంగీకరించినట్లు ఎమ్మెల్యే ఒక ప్రకటనలో వెల్లడించారు. మిర్చి పంటకు అవసరమైన విద్యుత్ అందుబాటులో ఉండటం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్, వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిర్చి పంటను కాపాడుకోవడంతో పాటు సాగులో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని రైతులకు పిలుపునిచ్చారు.

## కాగజ్నగర్లో మెడ్ప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్నగర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడ్ప్లస్ మెడికల్ స్టోర్ను సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మెడికల్ స్టోర్ను ప్రారంభించారు. పట్టణ ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా మెడ్ప్లస్ మెడికల్ స్టోర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా మెడికల్ స్టోర్ను ప్రారంభించిన నిర్వాహకులకు కోనేరు కోనప్ప శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన మందులను అందుబాటు ధరల్లో అందిస్తూ మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు ప్రజలకు అవసరమైన మందులు సకాలంలో అందుబాటులో ఉండటం ఎంతో ముఖ్యమని అన్నారు. మెడికల్ స్టోర్ నిర్వాహకులు వినియోగదారులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించాలని సూచించారు. కాగజ్నగర్ పట్టణంలో వైద్య సేవలకు అనుబంధంగా మెడికల్ స్టోర్లు ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మందుల లభ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెడికల్ స్టోర్ నిర్వాహకులు, స్థానికులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన మెడ్ప్లస్ మెడికల్ స్టోర్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని పలువురు ఆకాంక్షించారు.

## యువకుల రేసింగ్ సరదా మహిళ దుర్మరణంమహబూబ్ నగర్

మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ యూపీఎస్ స్కూల్ వద్ద దారుణం జరిగింది. రెండు థార్ కార్లతో రేసింగ్ చేస్తూ యువకులు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టారు. ఘటనలో బైక్పై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భర్తకు కాళ్లు చేతులు విరిగాయి. అతని పరిస్థితి విషమంగా వుంది. మృతురాలు షహానా బేగం (40). భర్తత షాకీర్. తల్లి ఒడిలో వున్న చిన్నారి ఆయారా స్వల్ప గాయాలతో బయటపడింది.

# రీ-సర్వే పనుల వేగవంతానికి 6 జిఎన్ఎస్ఎస్ రోవర్ల పంపిణీ ....జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి17:( విజన్ ఆంధ్ర)జిల్లాలో భూ రీ-సర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో మండల సర్వేయర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ మంత్రి రీ-సర్వే పనులను వేగవంతం చేసేందుకు జిఎన్ఎస్ఎస్ రోవర్లను కొనుగోలు చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు జిల్లాకు 6 జిఎన్ఎస్ఎస్ రోవర్లను కొనుగోలు చేసి, సంబంధిత మండల సర్వేయర్లకు పంపిణీ చేయడం జరిగిందని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ పరికరాలు భూ రీ-సర్వే ప్రక్రియలో కీలకంగా ఉపయోగపడనున్నాయని తెలిపారు. జిఎన్ఎస్ఎస్ రోవర్ల వినియోగం ద్వారా సంబంధిత గ్రామాలలో గ్రౌండ్ ట్రూతింగ్, భూముల క్షేత్రస్థాయి పరిశీలన, సర్వేకు సంబంధించిన ఇతర పనులను మరింత వేగవంతంగా, ఖచ్చితత్వంతో నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రీ-సర్వే పనులలో జాప్యాన్ని తగ్గించి, నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు వీలవుతుందని తెలిపారు. జిల్లాలో రీ-సర్వే పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సాంకేతిక పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, సంబంధిత అధికారులు, మండల సర్వేయర్లు సమన్వయంతో పని చేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.

# DMLT , DGCG ప్యారా మెడికల్ కోర్సులకు అడ్మిషన్ల కు దరఖాస్తు ప్రిన్సిపాల్,ప్రభుత్వ వైద్య కళాశాల, జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు హైదరాబాద్ వారి నోటిఫికేషన్ నం. 152౦ఈవీదీ అడ్మిషన్లు/ఈ 2026-27 ఉత్తర్వుల ప్రకారం ణమీు మరియు ణజుజ+ పారామెడికల్ కోర్సులకు గాను అడ్మిషన్ పొందడానికి ధరఖాస్తులకు 24-10-2026 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల భూపాలపల్లి యందు స్వీకరింపబడును. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు అన్నీ సర్టిఫికెట్లు యొక్క జీరాక్స్ కాపీలు కులం, స్టడీ సర్టిఫికెట్లు, మరియు ఆధార్ కార్డ్ స్వీయ ధ్రువీకరణతో జత పర్చగలరాని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కళాశాల భూపాలపల్లి పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అప్లికేషన్ లో తప్పు సమాచారం, సంబంధిత సర్టిఫికెట్లు సమర్పించని యెడల అట్టి దరఖాస్తు తిరస్కరించబడుతుంది .www.tgpmb.telangana.gov.in వెబ్సైట్లలో చూడగలరు.ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కళాశాల జయశంకర్ భూపాలపల్లి,

# పెద్ద క్రాంతి, చిన్న క్రాంతి కాలనీల్లో తోటకూర వజ్రేష్ యాదవ్ పర్యటన

## పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. ప్రజలకు హామీ



బోడుప్పల్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. శనివారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్‌లో గల పెద్ద క్రాంతి, చిన్న క్రాంతి కాలనీల్లో ఆయన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడి, దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, అంతర్గత రహదారులు, తాగునీటి కనెక్షన్లకు సంబంధించి స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వాటి పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడి, అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని తెలిపారు. కాలనీల్లో రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహా రెడ్డి,చెంగిచెర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్,నాయకులు కుర్రి శివశంకర్,ప్రధాన కార్యదర్శి కుర్రి మహేష్,చెంగిచెర్ల డివిజన్ ఉపాధ్యక్షుడు రాసాల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా సర్ ప్రక్రియ పూర్తి చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17: (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల, కలెక్టర్లు అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో ఉండాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్లకు నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 94 శాతం హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నిర్ణీత గడువులోగా 100 శాతం పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఫారం 6, 7, 8 దరఖాస్తులు 5 వేల 220 వచ్చాయని, దరఖాస్తుల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

## ఎన్‌ఎచ్‌ఎం.కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు



గద్వాల అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైయస్సార్ చౌక్ నందు 5వ రోజు ఎన్‌ఎచ్‌ఎం. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు న్యాయమైన హక్కుల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశిశు మరణాల రేటును తగ్గించడంలో, గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎన్‌ఎచ్‌ఎం. ఉద్యోగుల సేవలు ఎంతో కీలకమన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడిన డాక్టర్స్ ను క్రమబద్ధీకరించాలి అని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సిబ్బంది ప్రజలకు అండగా నిలిచి, ధైర్యాన్ని నింపి, ప్రాణాలను కాపాడేందుకు విశేషంగా కృషి చేశారని అన్నారు. ఏ ప్రభుత్వమైనా ఉద్యోగుల వేతనాలను పెంచుతూ వారి సంక్షేమానికి కృషి చేయాలి కానీ, ఇప్పటికే పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలను తగ్గించడం కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క సరైన విధానం కాదని అన్నారు. సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న ఎన్‌ఎచ్‌ఎం. ఉద్యోగుల వేతనాలను తగ్గించడం దుర్మార్గమైన చర్య అని, దీని వల్ల ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 20 ఏళ్లుగా సేవలందించిన ఉద్యోగులను సైతం విధుల నుంచి తొలగించడం బాధాకరమని, వారి సేవలను గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్. ప్రభుత్వం ఎన్‌ఎచ్‌ఎం. ఉద్యోగులకు ఇలాంటి పరిస్థితులు రాకూడదనే ఉద్దేశంతోనే కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా పీఆర్సీ ఇచ్చి,వారి వేతనాలు డబుల్ చేశారు అని గుర్తు చేశారు. ఎన్‌ఎచ్‌ఎం. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వారిక బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, అల్లపాడు ప్రతాప్, లక్ష్మీకాంత్ రెడ్డి, మోనేష్ మరోజు,వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి,బి.లక్ష్మారెడ్డి,ఆంజనేయులు, గంజిపేట అరవిందు, సవరన్న,తిమ్మప్ప, రాముడు, నరసింహులు, గోవిందు, వీరేష్, నాయకులు,ఎన్‌ఎచ్‌ఎం. జేఏసి. సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకరణలో వాసవి మాత



. నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో ( విజన్ ఆంధ్ర): అక్టోబర్ 17 జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఏడవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి మూల విరాట్ ను సరస్వతి దేవి రూపంలో అలంకరించారు ఈ సందర్భంగా విశేష అభిషేక కార్యక్రమానికి పలువురు దంపతులు హాజరుకాగా వారిని ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం సామూహిక పూజా కార్యక్రమంలో గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ హోమాలతో పాటు లఘు పూర్ణాహుతి మహా నీరజనం సమర్పించారు అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు సోమిశెట్టి నాగరాజు స్వామి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో ప్రవచనం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకు భవిష్యత్తు తరాలకు పండగల విశిష్టతను వివరించాలని తెలిపారు. ప్రతి పండుగకు ఒక చరిత్ర ఉందని వాటిని ఆధారంగా చేసుకొని పండుగలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. సాయంకాలం సామూహిక కుంకుమార్చన పల్లకి సేవ నిర్వహించిన అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి సరస్వతి మాత ఆండాలు మాత ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు సందర్భంగా పట్టణ అధ్యక్షుడు హరిబాబు ఆలయ అధ్యక్షుడు అంజయ్య లు మాట్లాడుతూ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఆర్యవైశ్య మహిళలు అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు .ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# బావాయిపల్లిలో రీ-సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): అక్టోబర్ 17 రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలినాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కోడేరు మండలం బావాయిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న పనుల వివరాలపై ఆరా తీశారు. భూముల రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పనుల్లో ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వే ద్వారా భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా నమోదు అయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు భూములకు సంబంధించిన వివరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, రీ-సర్వే పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట సంబంధిత రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు



నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌ఆదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత సిబ్బందిని అభినందించారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్టీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ +. వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( విజన్ ఆంధ్ర) తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి, ఈ వేడుకలకు ముఖ్య అతిథులు గా ఎంబసీ ఆఫ్ ఇండియా కౌన్సలర్ సౌమ్య గుప్తా, డా. బాలాజీ రామస్వామి మరియు ఇండియన్ సోషల్ అండ్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు బిజి థామస్ తో కలిసి పాల్గొన జి డబుల్ ఎంసీ 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సెల్ కో కన్వీనర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్ తెలంగాణ సంస్కృతిని చాటేలా మహిళలు అందమైన బతుకమ్మలతో వేడుకల్లో పాల్గొని సంప్రదాయ నృత్యాలు చేశారు. ప్రముఖ కళాకారుడు డాక్టర్ కోకిల నాగరాజు నృత్య దర్శకత్వంలో వచ్చిన ప్రదర్శనలు, గాయకులు అంజలి పులింటి, సోనీ యాదర్ల, సోనీ పటేళ్ల ఆటపాటలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలు తెచ్చిన మహిళలకు, సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులకు నిర్వాహకులు ప్రత్యేక బహుమతులు అందజేశారు. తెలంగాణ సంస్కృతిని పరిరక్షించేందుకే గత పది సంవత్సరాలుగా ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు టి ఎఫ్ ఎ అధికార ప్రతినిధి రాజా శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎఫ్ ప్రతినిధులు శ్రీనివాస్, గంగారెడ్డి, వంశీ, అశోక్, జగదీశ్, గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు

# ఎక్స్ రోడ్--నావేగావు వద్ద కారు--లారీ ఢీ నుజ్జునుజ్జయిన స్విఫ్ట్ డిజైర్ కారు.. ప్రయాణికుల పరిస్థితిపై ఉత్కంఠ



కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): ఎక్స్ రోడ్--నావేగావు మార్గంలో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం 4:16 గంటల ప్రాంతంలో ఝా 20 దీ 2689 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారు లారీని ఢీకొన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. బంపర్, ముందు టైర్ సమీప భాగాలు, ఇంజిన్ భాగం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారులో ప్రయాణిస్తున్న వారి వివరాలు, వారికి గాయాలయ్యాయా లేదా అనే విషయాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ప్రయాణికుల పరిస్థితిపై స్పష్టత రావాల్సి ఉంది.

# ఫారం-6, 7, 8 దరఖాస్తులు, ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రియాంక




నారాయణపేట , అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పరిష్కారంతో పాటు ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) పి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పెండింగ్, ఇతర ఎన్నికల సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనుతో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసులను త్వరితగతిన పరిష్కరించాలని, ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక జిల్లా అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఫారం-18 ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాల ధ్రువీకరణను వేగవంతం చేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా అనామలీస్‌కు సంబంధించి జారీ చేసిన నోటీసుల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నోటీసుల పరిష్కార సమయంలో ఆధార్ కార్డుతో పాటు మరో గుర్తింపు పత్రాన్ని కూడా స్వీకరించి, సంబంధిత వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. అక్టోబర్ 25వ తేదీలోగా ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీ సెక్షన్ అధికారిని జయసుధ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కమలాపురం నగర పంచాయతీలో ఉద్రిక్తత

కమలాపురంకమలాపురం నగర పంచాయతీలో ఉద్రిక్తత ఏర్పడింది. వైసీపీ ఇంచార్జ్ నరేన్ రెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. టీడీపీ నుంచి థ్రెట్ ఉందంటూ పార్టీ ఆఫీసు నుంచి తరలించే ప్రయత్నం చేసారు. నరేన్ రెడ్డి తీవ్రంగా ప్రతిఘటించారు. టీడీపీ మూకలు గుమికూడితే వారిపై చర్యలు తీసుకోకుండా మమ్మల్ని అరెస్ట్ అనడం దారుణం అంటూ వాగ్వాదాని దిగారు.

## ఎమ్మెల్సీ దండ విట్టల్ ఆధ్వర్యంలో మేడిపల్లి గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



సిర్పూర్ అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర) కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ఈ చేరికలతో మేడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ సర్పంచ్ భీంరావు, సోహెల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## దుర్గమ్మను దర్శించుకున్న బీజేపీ సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్



కాగజ్‌నగర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉన్న శ్రీ త్రినేత్ర శివాలయం, పద్మశాలి భవన్‌లో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని బీజేపీ సీనియర్ నాయకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వాములకు, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. శరన్నవరాత్రుల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పండుగల సమయంలో అన్నదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చేపట్టిన ఏర్పాట్లను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ త్రినేత్ర శివాలయ కమిటీ సభ్యులు డా. కొత్తపల్లి శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



హన్మకొండ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర)తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను జిల్లా లోని మహిళలందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రపంచంలోనే పూలను పూజించి, ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలు, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని పేర్కొన్నారు.

## కడప నగరంలో ఉద్రిక్తత

కడప గాంధీనగర్ నామినేషన్ సెంటర్ వద్ద భారీగా టీడీపీ శ్రేణులు చేరుకున్నాయి. స్థానికంగా కాక, ఇతర ప్రాంతాల నుంచి భారీగా మోహరించాయి. వైసీపీ నేతలను నామినేషన్ వేయకుండా అడ్డుకున్నాయి. కోటిరెడ్డి కాలేజీ వద్ద వైసీపీ అభ్యర్థి త్యాగరాజుపై దాడి జరిగింది. వైకాపా అభ్యర్దుల నామినేషన్ పత్రాలను చించివేసారు. దాంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది.

# ఆధార్ కార్డుల్లో రాష్ట్రం పేరు మార్పునకు ౬౦ రోజుల గడువు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర బ్యూరో)ఆధార్ కార్డుల చిరునామాలో రాష్ట్రం పేరును 'ఆంధ్రప్రదేశ్' నుంచి 'తెలంగాణ'గా సవరించేందుకు ప్రతిపాదిత ప్రక్రియ చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సమన్వయంతో ఈ సవరణ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం మినహా మిగిలిన తొమ్మిది జిల్లాలకు చెందిన ప్రభావిత నివాసితుల ఆధార్ చిరునామాల్లో రాష్ట్రం పేరును సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియలో భాగంగా, ప్రజలకు పబ్లిక్ నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 60 రోజుల పాటు స్వచ్ఛందంగా చిరునామా సవరణ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. కాబట్టి, సంబంధిత నివాసితులు తమ ఆధార్ కార్డుల్లోని చిరునామా వివరాలను పరిశీలించుకుని, రాష్ట్రం పేరు 'ఆంధ్రప్రదేశ్ గా ఉంటే నిర్దేశించిన గడువులోగా తెలంగాణ గా సవరించుకోవాలని సూచించారు. 60 రోజుల గడువు ముగిసిన తర్వాత కూడా స్వచ్ఛందంగా సవరణ చేసుకోని వారి ఆధార్ చిరునామాల్లో రాష్ట్రం పేరును తెలంగాణగా యుఐడిఏఐ. స్వయంచాలకంగా సవరించే ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. ఈ మార్పు రాష్ట్రం పేరు వరకు మాత్రమే పరిమితమవుతుందని వివరించారు. అలాగే, సంబంధిత ప్రాంతాల పిన్‌కోడ్‌ల వివరాల్లో ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు జిల్లా అధికారులు పరిశీలన చేపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ ఆధార్ చిరునామా వివరాలను ముందుగానే తనిఖీ చేసుకుని, అవసరమైన సవరణలు చేసుకునేందుకు 60 రోజుల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 17, (విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశంనిర్వహించారుఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం

### (ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వడ్డేపల్లి రాజేశ్వర రావు)



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ఖైతలాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకున్నారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి స్థానికులకు ఉపశమనం కల్పించారు. మూసాపేట్ పరిసర ప్రాంతంలో ఓ ప్రైవేట్ సంస్థ బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం చేపట్టే సమయంలో రోడ్డు నిర్మాణానికి కొంత స్థలాన్ని కేటాయించింది. అయితే, నిర్మాణాలు పూర్తయిన తర్వాత రోడ్డు వేస్తామని గతంలో హామీ ఇచ్చినప్పటికీ, ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంతో రోడ్డు నిర్మాణం కూడా నిలిచిపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు మూసాపేట్ ప్రధాన రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో వాహనదారులు, కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యపై స్థానికులు మున్సిపల్ అధికారులను సంప్రదించగా, నిధుల కొరత కారణంగా రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోతున్నట్లు తెలిపారని వారు పేర్కొన్నారు. దీంతో సమస్యను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే ఆంజనేయ నగర్, ప్రగతి నగర్, శ్రీహరి కాలనీ, పవర్ నగర్, శక్తి నగర్ ప్రాంతాల ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని వివరించారు. దీనిపై స్పందించిన రాజేశ్వరరావు శనివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తక్షణ ఉపశమనం కల్పించేందుకు తన సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజల రాకపోకలకు కొంతమేర సౌలభ్యం కలగనుంది. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ, అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని రాజేశ్వరరావు తన చొరవతో చాటిచెప్పారు. తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖైతలాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు ఐలయ్య, కొడిచర్ల వినోద్, పండుగ రేణుక, ఈ. సాయి, శ్రీనివాస్ చారి, చక్రి, స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించాలి
### జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన
### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
### కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




గద్వాల అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో)హైదరాబాదు నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం ఎస్ఐఆర్,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి,పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి,అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి,తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి,అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు లేదా డూప్లికేట్ వివరాలు లేకుండా సంబంధిత అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని దరఖాస్తులు,ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సీఈఓ సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ,ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

### మూడు టిప్పర్లు సీజ్.. డ్రైవర్లు, యజమానులపై కేసులు



మాగనూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) మాగనూర్: అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు మాగనూరు పోలీసులు చర్యలు చేపట్టారు. వడ్వాట్ గ్రామ సమీపంలోని అడవి సత్పారం వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు టిప్పర్లను శుక్రవారం పట్టుకున్నారు. వాహనాలను సీజ్ చేసి, వాటి డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేశారు. ఎస్ ఐ అశోక్ బాబు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు డయల్ 112, బ్లూకోల్ట్స్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న మూడు టిప్పర్లు పట్టుబడ్డాయి. పీజీ 38 టి 2296 టిప్పర్ డ్రైవర్ కె. కార్తిక్, యజమాని శీను, టీఎస్ 38 టి 0360 టిప్పర్ డ్రైవర్ బాల్‌రాజు, యజమాని ఎం. రాజు, టీఎస్ 38 టి 3212 టిప్పర్ డ్రైవర్ రమేష్, యజమాని వాకిటి సతీష్‌పై కేసులు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ ఐ అశోక్ బాబు హెచ్చరించారు.

## సీసీ కెమెరాల నిఘా నీడలో ఉడుమల్ గిద్ద గ్రామం

### సీసీ కెమెరాలతో గ్రామంలో భద్రత
### డీఎస్పీ లింగయ్య



నారాయణపేట, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) దామరగిద్ద మండలం, ఉడుమల్ గిద్ద గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా గ్రామంలో 13 సీసీ కెమెరాలను డీఎస్పీ నల్లపు లింగయ్య, దామరగిద్ద ఎస్సై నరేష్, గ్రామ సర్పంచ్ సత్యమ్మ గోపాల్, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా ఉండటం వల్ల నేరాలను అరికట్టడంతో పాటు, ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించి దర్యాప్తు చేపట్టేందుకు సీసీ కెమెరాల ఫుటేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సీసీ కెమెరాలు ద్వారా గ్రామంలో భద్రతా ఉంటుందని తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరిస్తూ భద్రతా నిబంధనలు పాటించాలని, గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యమ్మ గోపాల్, ఉప సర్పంచ్, హెడ్ మాస్టర్ చెనప్ప, రిటైర్డ్ ఉద్యోగులు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు తగ్గించాలి

### జిల్లాలో రోడ్డు భద్రత చర్యలు చేపట్టి ప్రమాదాలు తగ్గించాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) సమన్వయంతో కూడిన చర్యలు నిరంతర పర్యవేక్షణ ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచడం, ప్రమాదాలను తగ్గించడం పట్ల జిల్లా పరిపాలన తన కట్టుబాట్లను పునరుద్ధరించింది. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, శనివారం మేడ్చల్లోని ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో రోడ్డు భద్రతా చర్యల అమలును సమీక్షించడానికి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించడానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్య కార్యదర్శి అయిన మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా రోడ్లు అండ్ భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు పి. జలందర్ సమావేశ కార్యసూచిని ప్రవేశపెట్టి, గత సమావేశ నిర్ణయాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ప్రమాద ప్రబల ప్రాంతాలు, రోడ్డు సూచికల ఏర్పాటు, వేగ నియంత్రణ చర్యలు, పాదచారుల భద్రత, రోడ్డు మార్కింగ్లు, వీధి దీపాలు మరియు వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. అధ్యక్షులు గుర్తించిన రోడ్డు భద్రతా సమస్యలపై సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని, భద్రతా చర్యల సమర్థవంతమైన అమలుకు శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం మరియు ప్రమాదానికి గురయ్యే ప్రాంతాలలో కఠిన అమలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సమావేశానికి పోలీసు శాఖ, రవాణా శాఖ, రోడ్లు అండ్ భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ పరిపాలన, జాతీయ రహదారుల అధికారులు ఇతర సంబంధిత శాఖల అధికారులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు. జిల్లా రోడ్డు భద్రతా కమిటీ గౌరవేతర సభ్యులు జైపాల్ రెడ్డి ఇతర కమిటీ సభ్యులతో కలిసి సమావేశానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో పారామెడికల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు

గద్వాల అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో)2026--27 విద్యా సంవత్సరానికి గాను గద్వాల్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో రెండేళ్ల వ్యవధి గల డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (30 సీట్లు), డిప్లొమా ఇన్ ఈసిజి. టెక్నీషియన్ (30 సీట్లు) కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ బై.పి.సి ఉత్తీర్ణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వారు అందుబాటులో లేని పక్షంలో ఎం.పి.సి ఆ తర్వాత ఇతర గ్రూపుల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశం కల్పిస్తారు. అర్హులైన అభ్యర్థులు https://www.tgpmb.telangana.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలు, ప్రాసెసింగ్ ఫీజు రూ. 100 నగదును ఈ నెల 24వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు గద్వాల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలి. మరిన్ని వివరాలకు అధికారిక వెబ్సైట్ హ్ttps://www.gmcjogulambagadwal.org/ లేదా పారామెడికల్ బోర్డు వెబ్సైట్ హ్ట్టిపాం://www.tgpmb.telangana.gov.in లను మరియు 8008188253 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే దిశగా కార్యకర్త పనిచేయాలి

## మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి




నారాయణపేట అక్టోబర్ 17 ( విజన్ ఆంధ్ర) రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలో బి ఆర్ఎస్ ప్రతి కార్యకర్త గెలిపే దిశగా కృషి చేయాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లాలోని సింగారం చౌరస్తాల లోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్లను కలుసుకొని వారికి ఓటు హక్కును కల్పించే దిశగా నాయకులు పనిచేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని నారాయణపేట నియోజకవర్గం నుండి అధిక మెజార్టీని ఇవ్వాల్సిన బాధ్యత నాయకులపై కార్యకర్తలపై ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు వేపూరి రాములు, సుదర్శన్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీలో అసంతృప్తి సెగలు.. చల్లార్చుడానికి అధిష్టానం ప్రయత్నాలు

రాజంపేట, ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు పై టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతుంది. మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సీట్ల సర్దుబాటు వ్యవహారం తెలుగుదేశం పార్టీ లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. కూటమి పార్టీలైన జనసేన, బీజేపీలతో సీట్ల పంపకాలు జరుపుతుండటంతో, క్షేత్రస్థాయిలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే తమకు పదవులు రావని భావించి ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తున్నారు. తమకు సంబంధం లేదని, సీట్ల సర్దుబాటు అంతా పార్టీ అగ్ర నాయకత్వమే చూసుకుంటుందని ఎమ్మెల్యేలు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా వినడం లేదు. ప్రధానంగా తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని చోట్ల పదవులు ఆశించి తమకు రావని భావించిన నేతలు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ఒడిగడుతున్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఇబ్బందికరంగా మారింది. తమకు సంబంధం లేదని చెబుతున్నప్పటికీ స్థానిక నేతలు మాత్రం వినడం లేదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ కేటగిరీకి వచ్చే కీలకమైన మేయర్ పీఠాలను, అలాగే ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని జెడ్పీ ఛైర్మన్ స్థానాలను జనసేనకు కేటాయించే అవకాశం ఉందనే వార్తలతో స్థానిక టీడీపీ నేతలు రగిలిపోతున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన పాత నాయకులను కాదని, కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలు నియోజకవర్గాల్లో అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. ఉదాహరణకు రాజంపేట, బద్వేల్, మైలవరం వంటి ప్రాంతాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఎలా ఇస్తారని నేతలు నిలదీస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము జెండా వదలకుండా కష్టపడి, కేసులకు భయపడకుండా పార్టీ కోసం పనిచేసినా తమను పక్కన పెట్టడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే తాము పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు ఎలా దక్కుతుందని నేతలను, ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, స్థానిక అభివృద్ధి పనుల విషయంలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన 'క్రెడిట్ వార్' నడుస్తోంది. తమ ప్రాధాన్యత తగ్గిపోతోందని 'టీడీపీ తమ్ముళు' బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంతర్గత అసంతృప్తి పార్టీకి నష్టం చేకూర్చకుండా ఉండేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు అధిష్టానం అలర్ట్ అయ్యింది. నియోజకవర్గాల వారీగా వివాదాలున్న నేతలను పిలిపించి మాట్లాడటంతో పాటు, అసంతృప్తితో ఉన్న నేతలను బుజ్జగించేందుకు ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 15 లోగా గ్రామ స్థాయి నుంచి కమిటీల నియామకం పూర్తి చేయాలని, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పదవులు ఇవ్వకుండా తమను ఎన్నాళ్లు వాడుకుంటారంటూ కొందరు సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. కూటమి పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు పై కొంత రాజీ పడాలని సర్ది చెబుతున్నా నేతలు వినడం లేదట. కొందరయితే తమకు సీటు ఇవ్వకున్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తామని కొందరి నేతల ఆడియో లీకులు పార్టీని షేక్ చేస్తున్నాయి. టీడీపీ లో ఇలా కంట్రోల్ తప్పితే వచ్చే ఎన్నికలలో ఎలా అన్న మథనం ఎమ్మెల్యేల్లోనూ బయలుదేరింది.

# నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు

### నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు: ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్ ,సెల్

మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) :బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్ సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ,ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో



మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణలి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో వాట్సాప్ గ్రూప్‌లపై నిఘా

విజయవాడ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్, జెడ్పీ ఎన్నికల నేపథ్యంలో వాట్సాప్ గ్రూప్‌లో నకిలీ సమాచారం చేరవేస్తున్న విషయాలపై నిఘా వర్గాలు దృష్టి పెట్టాయి..దీనిలో భాగంగా విశాఖలోని ఓ ప్రముఖ గ్రూప్‌పై ముఖ్యంగా నిఘా పెట్టినట్టు సమాచారం. ఇటు అభ్యర్థులను, జర్నలిస్టులను ఉదయం నుంచి సాయంత్రం వరకూ టెన్షన్ కల్పించే విధంగా గ్రూప్ అడ్మిన్ చేస్తున్న హడావుడిపై ప్రముఖంగా నిఘా వేసినట్టు సమాచారం. ఈ విషయంలో వాస్తవాలకు దూరంగా అసత్యాలకు అధికంగా సమాచారాన్ని గ్రూప్‌లో చేరవేస్తున్నారని, అలాగే ఎవరో గెలుస్తారో, ఎవరిని నియమిస్తారో అనే ఉత్కంఠ కల్పి విధంగా మేసేజ్‌లు పెట్టడంపై విశాఖకు చెందిన ఓ రాజకీయ నేత ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లినట్టు సమాచారం.

# అయిజ అభివృద్ధే మా లక్ష్యం.. రాజకీయ విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు..!

## --మున్సిపల్ ఛైర్మన్ సీఎం సురేష్

అయిజ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో రాజకీయ విమర్శలతో అభివృద్ధి ఆగకూడదని,పట్టణ ప్రగతికి అన్ని పార్టీల నాయకులు కలిసి పనిచేయాలని మున్సిపాలిటీ ఛైర్మన్ సీఎం సురేష్ , బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ (న్యాయవాది), మాజీ వైస్ ఛైర్మన్ నాగన్న గౌడ్ అన్నారు. శనివారం అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కాంగ్రెస్ నాయకుల ఆరోపణలపై స్పందించారు. అయిజ పట్టణ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పత్రిక సమావేశంలో మున్సిపాలిటీ ఛైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూరాజకీయ విమర్శలతో అభివృద్ధి ఆగకూడదు.. అయిజ ప్రజలకు మేలు జరిగే పనులే మా ప్రథమ ప్రాధాన్యం. ఆరోపణలు చేయడం సులభం.. వాటిని ఆధారాలతో నిరూపించడమే నిజాయితీకి నిదర్శనం అని అన్నారు. మున్సిపాలిటీలో డీజిల్, పారకల బిల్లులపై వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అయిజ అభివృద్ధి కోసం సుమారు రూ. 30 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు అధికారులకు సమర్పించినట్లు తెలిపారు. వ్యాపారుల నుంచి చందాలు వసూలు చేశారనే ఆరోపణలు ఉంటే ఆధారాలతో నిరూపించాలని కోరారు.



"అయిజ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదు.. పట్టణ ప్రగతికి ప్రతి ఒక్కరూ సహకరించాలి" అని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూసీనియర్ల అనుభవాన్ని గౌరవించాలి, యువత ఆలోచనలను ప్రోత్సహించాలి,అప్పుడే పట్టణం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. అయిజ మాస్టర్ ప్లాన్ విషయంలో వాస్తవాలు తెలుసుకోకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన రూ. 20 కోట్ల నిధుల వివరాలను కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేయాలని ప్రశ్నించారు. మహిళా డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల వంటి విద్యాసంస్థల ఏర్పాటు కోసం తాను గతంలో ప్రయత్నించినట్లు తెలిపారు. అయిజ కు కావాల్సింది మాటల యుద్ధం కాదు, విద్య, మౌలిక సదుపాయాలు, అభివృద్ధిపై కార్యాచరణ అని పేర్కొన్నారు. మాజీ వైస్ ఛైర్మన్ నాగన్న గౌడ్ మాట్లాడుతూవ్యక్తిగత విమర్శలు సమస్యలకు పరిష్కారం కావు, వాస్తవాల ఆధారంగా మాట్లాడటమే ప్రజాస్వామ్య పద్ధతి" అని అన్నారు. కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో అనుభవజ్ఞులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భూ వివాదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు పెద్దమనుషులు కృషి చేస్తారని తెలిపారు. అయిజలో షెడ్ల కూల్చివేత ప్రత్యేక అధికారుల చర్యల్లో భాగంగా జరిగిందని పేర్కొన్నారు. బింగిదొడ్డి చెరువు కింద సుమారు 500 ఎకరాల పంటలకు నీరందించేందుకు రైతులతో కలిసి అధికారులను సంప్రదించి కృషి చేసినట్లు వివరించారు. మున్సిపల్ బడ్జెట్‌పై పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, పట్టణానికి అవసరమైన నిధులు, విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, వ్యాపారుల సమస్యల పరిష్కారంపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. విమర్శలు ఎన్ని చేసినా అభివృద్ధే లక్ష్యం,రాజకీయ విభేదాలను పక్కనపెట్టి అయిజ ప్రగతికి అందరూ కలిసి రావాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి

**రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**ఘనంగా ముగిసిన వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026**

**ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచిన వనపర్తి మండలం**

**హాజరైన మంత్రి శ్రీహరి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్ఏటీపీ ఛైర్మన్ శివసేనా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర)క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, క్రీడా స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన 'వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026' ముగింపు వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ డి. సునీతా రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీపీ) ఛైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి ఈ వేడుకల్లో విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. క్రీడా స్ఫూర్తితోనే ఉజ్వల భవిష్యత్తు : మంత్రి వాకిటి శ్రీహరిఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. యువతను క్రీడల వైపు మళ్లించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ చేపట్టిన ఈ వినూత్న ఆలోచన అభినందనీయమన్నారు. విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకే కుంగిపోకుండా క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. యువతకు మానసిక స్థైర్యాన్ని అందించేలా క్రీడా మైదానాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ?వచ్చే దసరా పండుగ నాటికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ తరహా ట్రోఫీ పోటీలను నిర్వహిస్తామని ప్రకటించారు. మన క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించే సత్తా కలిగి ఉన్నారని, నిఖత్ జరీన్, మహమ్మద్ సిరాజ్ స్ఫూర్తితో యువత ఎదగాలని



ఆకాంక్షించారు. డిసెంబర్‌లో ఖేలో ఇండియా వేడుకల్లో భాగంగా 22 క్రీడాంశాల్లో పోటీలు మన రాష్ట్రంలోనే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రులు చదువుతో పాటు క్రీడల్లోనూ తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. వనపర్తిని 'క్రీడాపర్తి'గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డివనపర్తి జిల్లా కేవలం చదువుల పర్తిగానే కాకుండా 'క్రీడా పర్తి'గానూ గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆకాంక్షించారు. క్రీడా మంత్రి, క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ మన ప్రాంతానికి చెందినవారు కావడం జిల్లాకు గర్వకారణమన్నారు. జిల్లాలో క్రీడాకారుల సౌకర్యార్థం స్పోర్ట్స్ స్కూల్, హాకీ టర్ఫ్ వంటి సదుపాయాలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఓటమి ఎదురైనా పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు.
క్రీడాకారుల జోష్ - ఉత్సాహంగా మ్యాచ్‌లుముగింపు వేడుకల సందర్భంగా ముఖ్య అతిథులు ఉత్సాహంగా క్రీడల్లో పాలుపంచుకున్నారు. పెబ్బేరు, వీపనగండ్ల జట్ల మధ్య జరిగిన ఫుట్‌బాల్ మ్యాచ్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పెబ్బేరు జట్టు తరపున మైదానంలో ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అలాగే కొత్తకోట - ఆత్మకూరు కబడ్డీ ఫైనల్స్, వనపర్తి - ఘనపూర్ టగ్ ఆఫ్ వార్ మ్యాచ్‌లను అతిథులు తిలకించి, క్రీడాకారులను అభినందించారు. వనపర్తి ఛాంపియన్‌షిప్ కప్-2026 విజేతల వివరాలువాలీబాల్: 1. వనపర్తి, 2. ఘనపూర్, 3. కొత్తకోట, 4. పెద్దమందడి?క్రికెట్: 1. వనపర్తి, 2. పెద్దమందడి, 3. పానగల్, 4. ఆత్మకూరుఫుట్‌బాల్: 1. పెబ్బేరు, 2. వీపనగండ్ల, 3. అమరచింత, 4.



ఆత్మకూరు
?కబడ్డీ: 1. ఆత్మకూరు, 2. కొత్తకోట, 3. వీపనగండ్ల, 4. శ్రీరంగాపూర్
?చెస్: 1. జగదీష్ (వనపర్తి), 2. రవి (చిన్నంబావి), 3. జితేందర్ (గోపాల్‌పేట), 4. కార్తీక్ (ఘనపూర్)
?క్యారమ్స్: 1. పెబ్బేరు, 2. వనపర్తి, 3. పెద్దమందడి, 4. ఏదుల
?టగ్ ఆఫ్ వార్: 1. ఘనపూర్, 2. వనపర్తి, 3. వీపనగండ్ల, 4. చిన్నంబావి
?ఓవరాల్ ఛాంపియన్: ఈ టోర్నమెంట్‌లో సమగ్ర ప్రతిభ కనబరిచి వనపర్తి మండలం ఛాంపియన్‌గా నిలిచింది. ముగింపు వేడుకల్లో విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. (గ్రూప్ క్రీడల్లో ప్రథమ స్థానానికి రూ. 20 వేలు, వ్యక్తిగత క్రీడలకు రూ. 5 వేలు చొప్పున బహుమతులు ప్రదానం చేశారు). బతుకమ్మ సంబరాలుపోటీలతో పాటు తెలంగాణ సంస్కృతిని చాటేలా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి మంత్రులు, ప్రజాప్రతినిధులు పూజలు చేసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మల నిర్వహణలో డీఆర్‌డీఓ మొదటి బహుమతిని, గోపాల్‌పేట మహిళా సమాఖ్య రెండో బహుమతిని, ఘనపూర్ సమాఖ్య మూడో బహుమతిని గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాధవి, వైస్ ఛైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడా అధికారి సుధీర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో వైఎస్సార్‌సీపీ దోస్తీకి శాశ్వత ముగింపేనా?

విజయవాడ అక్టోబరు 17 కాక్రోచ్ జనతా పార్టీ కీలక నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ జాతీయ రాజకీయాల్లో, సోషల్ మీడియా వేదికల్లో ఊహించని ప్రకంపనలు సృష్టిస్తోంది. ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వ వైఖరిపై, ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ యంత్రాంగం, కేంద్ర ఎన్నికల సంఘం తీరును సిజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వేళ.. జగన్ నేరుగా ఆ పార్టీ నేతలకు సానుభూతి తెలపడమే కాకుండా, సిజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే, నేత అజింక్య షిండేలు ఆ ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ థ్యాంక్స్ చెప్పడం రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎలక్షన్ సిస్టమ్‌పై జగన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు, పరోక్షంగా మోదీ ప్రభుత్వపు ముందస్తు అరెస్టుల వైఖరిని ఎండగట్టడం ఆయన తాజా రాజకీయ వ్యూహానికి నిదర్శనంగా మారుతోంది. గతంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, విపక్షాల నిరసన తీరును ప్రస్తావిస్తూ పరిస్థితులు ఇలాగే ఉంటే మేం కూడా కాక్రోచ్‌లం అవుతాం అని జగన్ వ్యాఖ్యానించారు. ఇప్పుడు అదే కాక్రోచ్ జనతా పార్టీ జాతీయ స్థాయిలో బీజేపీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా తీవ్ర స్థాయిలో వీధిపోరాటాలు చేస్తుంటే జగన్ వారికి సంపూర్ణ అండగా నిలుస్తున్నారు. ఈ పరిణామం వైఎస్సార్‌సీపీ కేవలం తాత్కాలిక నిరసనలకు పరిమితం కాకుండా, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన యాంటీ బేస్ ను నిర్మించుకోవడానికి మానసికంగా సిద్ధపడిందనే సంకేతాలను ఇస్తోంది. అయితే ఇక్కడే ఒక పెద్ద పొలిటికల్ వైరుధ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకవైపు ఏపీలో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని ఢీకొట్టడానికి జగన్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మరోవైపు జాతీయ స్థాయిలో బీజేపీతో వైరం పెట్టుకోకుండా, కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు, ఢిల్లీ మద్దతు కోసం గతంలో వ్యూహాత్మక మౌనం పాటించేవారు. కానీ ఇప్పుడు నేరుగా మోదీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న, మోదీపై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్న కాక్రోచ్ జనతా పార్టీకి నేరుగా మద్దతు ప్రకటించడం ద్వారా బీజేపీతో జగన్ బంధం ఇక పూర్తిగా తెగిపోయినట్లేనా అనే అనుమానాలు బలపడుతున్నాయి. బీజేపీ విషయంలో పరోక్షంగా సైలెంట్‌గా ఉంటూనే, బీజేపీని తీవ్రంగా ఎండగట్టే తీవ్రవాద నిరసన గ్రూపులకు మద్దతివ్వడం వల్ల వైఎస్సార్‌సీపీ నైతికతపై సొంత పార్టీ శ్రేణుల్లోనే అనిశ్చితి నెలకొంటోంది. ఈ వైఖరి వైఎస్సార్‌సీపీ రాజకీయ విశ్వసనీయతను ప్రశ్నించేలా చేస్తోందని భావిస్తున్నారు. అధికారం కోల్పోయిన తర్వాత ఓటు చోరీ, ఈవీఎంలు, కేంద్ర ఎన్నికల సంఘం పక్షపాతం అంటూ జగన్ వరుసగా గొంతు విప్పుతున్నారు. కానీ, ఏపీలో 2019లో వైఎస్సార్‌సీపీ 151 సీట్లు గెలిచినప్పుడు లేని లోపాలు, 2024లో ఓడిపోగానే ఎన్నికల వ్యవస్థలోనే లోపాలు ఉన్నాయంటూ జగన్ మాట్లాడటాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఏపీ బీజేపీ నేతలు సైతం జగన్ వ్యాఖ్యలపై నిప్పులు చెరుగుతూ.. ఓడిపోతే వ్యవస్థ తప్పు, గెలిస్తే వ్యవస్థ ఒప్పా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ అంశంపై భిన్నమైన రాజకీయ చర్చ నడుస్తోంది. గతంలో కాక్రోచ్ జనతా పార్టీ నేత సౌరవ్ దాస్ స్వయంగా జగన్ కుటుంబానికి చెందిన భారతి సిమెంట్స్ , ఈడీ కేసులపై సంచలన ట్వీట్లు చేసిన అంశాలను నెటిజన్లు రీ-పోస్ట్ చేస్తున్నారు. గతంలో మిమ్మల్ని విమర్శించిన వారికే నేడు మద్దతు ఇస్తున్నారా? అంటూ నెటిజన్లు జగన్ ట్వీట్‌ను ప్రశ్నిస్తుంటే, మరోవైపు వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు మాత్రం ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడే ఎవరికైనా తమ నాయకుడు అండగా నిలుస్తాడని రీ-ట్వీట్లు చేస్తున్నారు. కాక్రోచ్ జనతా పార్టీకి బహిరంగ మద్దతు ఇవ్వడం ద్వారా జగన్ మోహన్ రెడ్డి ఒక పెద్ద పొలిటికల్ గ్యాంబుల్ ఆడారని చెప్పవచ్చు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో ఉన్న సత్సంబంధాలను వదులుకుని, నేరుగా ఢిల్లీ స్థాయిలో విపక్షాల వైపు నిలబడే సంకేతాలు ఇవ్వడం వల్ల రాబోయే రోజుల్లో ఏపీ రాజకీయాల్లోనే కాక, జగన్‌పై ఉన్న వివిధ కేంద్ర దర్యాప్తు కేసుల్లోనూ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉంది. మరి జగన్ ఇకపై నేరుగా బీజేపీతోనే ఢీకొట్టేందుకు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతారో లేక వ్యూహాత్మక వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.

# నేను నీకు అండగా ఉంటా భయపడకు!

## బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడికి కేటీఆర్ భరోసా

హైదరాబాద్ ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన కర్నె ఆదినారాయణ, అనిత దంపతుల 13 ఏళ్ల కుమారుడు కర్నె వినయ్ ప్రస్తుతం బ్రెయిన్ క్యాన్సర్‌తో పోరాడుతున్నాడు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలవాలని, ఆయనతో ఒక ఫోటో దిగాలన్నది వినయ్ కోరిక. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్.. వెంటనే కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి వినయ్‌కు ఆ అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా వినయ్‌తో ఆప్యాయంగా మాట్లాడిన కేటీఆర్, అతనికి ఎంతో ధైర్యం చెప్పారు. అంతేకాకుండా, బాలుడికి అవసరమైన మెరుగైన వైద్య సహాయం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# పార్టీ ప్రభావం తక్కువ.. అభ్యర్థి ప్రభావం ఎక్కువ !

## కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు

హైదరాబాద్ అక్టోబరు 17తెలంగాణలో రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వేడి అప్పుడే రాజకీయ వర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎమ్మెల్సీ పోరుకు సంబంధించి అధికార కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందస్తు ప్రచారంలో జోరు పెంచగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ , బిజెపి మాత్రం ఇప్పటికీ తమ అభ్యర్థులను ఖరారు చేయలే మల్లగుల్లాలు పడుతున్నాయి. పట్టభద్రుల ఎన్నికల్లో సాధారణ ఎన్నికల మాదిరిగా కాకుండా ఓటర్ల నమోదు ప్రక్రియే అత్యంత కీలకం కావడం, అభ్యర్థి ఎవరో తేలితే తప్ప క్షేత్రస్థాయి క్యాడర్‌లో పూర్తిస్థాయిలో ఉత్సాహం రాకపోవడంతో ఆయా పార్టీల్లో అంతర్గత చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తోంది. అభ్యర్థుల ఎంపికలో వేగం పెంచడమే కాకుండా, గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు బాధ్యతను నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులకు అప్పగించింది. పట్టభద్రులను నేరుగా కలిసి ఓటర్లుగా నమోదు చేయించడంలో కాంగ్రెస్ శ్రేణులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నాయి. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, ఉద్యోగ నియామకాల ప్రచారాన్ని పట్టభద్రుల వద్దకు తీసుకెళ్తూ, ఓటర్ల నమోదును ఓ సవాలుగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారంలో ముందంజలో ఉన్నాయి. మరోవైపు బీజేపీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. గతంలో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు మళ్లీ రేసులో ముందున్నారనే ప్రచారం బలంగా సాగుతోంది. ఆయనతో పాటు పార్టీ ముఖ్య నేతలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కూడా టికెట్ రేసులో ఉండటంతో అభ్యర్థిత్వం కొలిక్కిరావడం లేదు.

# స్వరానికి నీరాజనం వరం గానానికి ఘన సత్కారం

**- జానపద గాయని వరంకు పురస్కారం**

**- బతుకమ్మ పాటతో ప్రత్యేక గుర్తింపు**



హైదరాబాద్ అక్టోబర్ 18 విజన్ ఆంధ్ర : తెలంగాణ జానపద గాయని వరం బతుకమ్మ పాటతో అద్భుతమైన తన గాన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందారు, తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ అవార్డ్స్ 2026 కార్యక్రమంలో పురస్కారాన్ని అందుకున్నారు, తనదైన జానపద శైలిలో పాటను ఆలపిస్తూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని, పల్లె జీవన మాధుర్యాన్ని చాటి చెప్పారు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా వరం పురస్కారాన్ని అందుకోవడం విశేషం, జానపద గానంపై ఆమెకున్న నిబద్ధతకు, పాటల ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రజలకు చేరువ చేస్తున్న కృషికి ఈ గుర్తింపు నిదర్శనంగా నిలిచింది, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయడంతోపాటు యువ కళాకారులు, ఫిల్మ్ మేకర్ల సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించాలనే లక్ష్యంతో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఛాలెంజ్‌ను నిర్వహించారు, హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రముఖ నిర్మాత దిల్ రాజు, మామిడి హరికృష్ణ, ఐఏఎస్ అధికారి ముకుందా రెడ్డి, వెన్నెల గద్దర్, నల్గొండ గద్దర్ నర్సిరెడ్డి, విమలక్క తదితర ప్రముఖులు హాజరయ్యారు, జానపద గీతాలు, బతుకమ్మ పాటల ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తున్న కళాకారులకు ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్నిస్తాయి, వరం అందుకున్న ఈ అవార్డు ఆమె గాన ప్రతిభకు, తెలంగాణ జానపద కళల గొప్పతనానికి గుర్తింపుగా నిలిచింది.

# ప్రజలకు చక్కటి సందేశం అందే విధంగా షార్ట్ ఫిలిమ్స్ తీయాలి

**- యువ ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- షార్ట్ ఫిలిమ్స్ ద్వారా సామాజిక చైతన్యం కల్పించాల**

**- తెలంగాణ యువ ఫిల్మ్ మేకర్స్‌కు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపు**







రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 17, ( విజన్ ఆంధ్ర ) :శనివారం శిల్పకళా వేదిక నందు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్ 2026 కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ ఫిల్మ్ మేకర్స్ అవార్డుల కార్యక్రమం యువ దర్శకులు, సృజనాత్మక కళాకారులకు తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ప్రముఖ చలనచిత్ర నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేతృత్వంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి, స్థానిక యువ ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రెండు నుంచి మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఒక కథను ప్రేక్షకులకు అర్థమయ్యేలా చెప్పడం ఎంతో సృజనాత్మకతతో కూడుకున్నదని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువ ఫిల్మ్ మేకర్స్ పాల్గొనడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రస్తుతం అవార్డులు పొందని వారు నిరుత్సాహపడకుండా మరింత ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో గొప్ప దర్శకులుగా, నిర్మాతలుగా ఎదిగే యువతకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. సామాజిక సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు షార్ట్ ఫిలిమ్స్‌ను సమర్థవంతమైన మాధ్యమంగా ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే వర్షాభావ పరిస్థితులు, తాగునీటి కొరత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వంటి సమస్యలపై ప్రజలను అప్రమత్తం చేసేలా యువ దర్శకులు సందేశాత్మక చిత్రాలను రూపొందించాలని కోరారు. మనుషులు, పశువులు, పక్షులకు అవసరమైన నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నీటి పొదుపు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సృజనాత్మకతతో రూపొందించే ఒక చిన్న చిత్రం కూడా సమాజంపై గొప్ప ప్రభావాన్ని చూపగలదని, యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను సామాజిక ప్రయోజనాలకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ కళాకారులందరికీ ఉప ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేస్తూ, వారి సృజనాత్మక ప్రయత్నాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలోని రంగుల మాదిరిగానే యువత జీవితాలు కూడా విజయాలతో విరబూయాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దయానంద్, శాసన సభ్యులు నవీన్ యాదవ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ సభ్యులు వెన్నెల గద్దర్, విమలక్క, డైరెక్టర్ హరి శంకర్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ ముకుంద రెడ్డి ఐఏఎస్, కొండ రాజు, గాయకుడు కాసుల్ల శ్యామ్, నల్లగొండ గద్దర్ నరసన్న, హీరోయిన్ అనుపమ్మ, ఇతర సినీ ప్రముఖులు, కళాకారులు, యువ ఫిల్మ్ మేకర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**





రంగారెడ్డి జిల్లా బ్యూరో, అక్టోబర్ 17, ( విజన్ ఆంధ్ర ) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశంనిర్వహించారు ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధి లోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ల తో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి జిల్లా కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 పరిష్కారం, నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం సక్రమంగా నిర్వహించడం, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువ పత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార సముదాయాల్లో పార్కింగ్ తప్పనిసరి

**- రోడ్లపై పశువులు వదిలితే యజమానులకు జరిమానాలి**

**- ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం..**

**- వీడీసీల ఇసుక వేలం సహించేది లేదు**

**- భూభారతి', 'ప్రజావాణి' దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా,అక్టోబర్ 17,(విజన్ ఆంధ్ర); పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. వ్యాపార సముదాయాలకు తప్పనిసరిగా పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్లపై ఆక్రమణలు, పశువుల సంచారం, ఇసుక అక్రమ రవాణా తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పార్కింగ్ సదుపాయం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వ్యాపార సముదాయాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై పశువులను వదిలే యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశువుల కారణంగా ప్రమాదాలు, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే యజమానులకు జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారులు, మున్సిపల్ పరిధిలోని ప్రధాన రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్లు'గా గుర్తించి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట నిబంధనలకు విరుద్ధంగా, ప్రమాదకరంగా భారీ వాహనాలను నిలిపే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల నిర్మాణ పనులకు కూడా నిబంధనలకు అనుగుణంగానే ఇసుకను వినియోగించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీలు (వీడీసీ) ఇసుక వేలం నిర్వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వీడీసీలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం: ఎస్పీ**

జిల్లాను మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ తరపున అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ కేసుల్లో బాధితులకు అందాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో గంజాయి సాగు, విక్రయాలను అరికడుతున్నామని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ తెలిపారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. అనంతరం రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'భూభారతి', 'సీఎం ప్రజావాణి'లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్రా రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చిన రూ.4 వేల పెన్షన్ ఏదీ?

**- రెండేళ్లు గడిచినా అమలుకు నోచుకోని కాంగ్రెస్ హామీ**

**- వెంటనే పెంచాలి.. లేకుంటే వృద్ధులు, మహిళలతో ఆందోళనలు: ఎం. చంద్రకాంత్**



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర); ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు నెలకు రూ.4,000 పింఛన్ వెంటనే అమలు చేయాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం పట్ల ఆయన విమర్శలు గుప్పించారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చంద్రకాంత్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో వివిధ వర్గాలకు చెందిన పింఛన్‌దారులకు నెలకు రూ.4,000 అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఆ హామీని నెరవేర్చడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులు, మహిళలు, ఇతర పింఛన్‌దారులు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు.

***పెరిగిన ధరలతో పింఛన్‌దారుల ఇక్కట్లు***

ప్రస్తుతం అందుతున్న రూ.2,016 పింఛన్‌తోనే వృద్ధులు, ఇతర లబ్ధిదారులు నిత్యావసర ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రకాంత్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పింఛన్ మొత్తాన్ని రూ.4,000కు పెంచడం అత్యవసరమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇకనైనా గుర్తించి, అర్హులైన వారందరికీ పెంచిన పింఛన్‌ను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

***ఆందోళనలకు సిద్ధం***

ప్రభుత్వం పింఛన్ పెంపుపై వెంటనే నిర్ణయం తీసుకోకపోతే వృద్ధులు, మహిళలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని చంద్రకాంత్ హెచ్చరించారు. పింఛన్‌దారుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా, ఇచ్చిన హామీని అమలు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించాలని ఆయన కోరారు.

# కాలనీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే క్షేత్రస్థాయి పర్యటన!

**- తాగునీటి సరఫరాలో ఒత్తిడి పెంచాలి..**

**- వీధి దీపాలు ఏర్పాటు చేయాలి**

**- విధాత్రి విల్లాస్‌లో అధికారులతో కలిసి పాదయాత్ర..**

**- సమస్యల పరిష్కారానికి కేపీ వివేకానంద్ ఆదేశాలు**





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. ఇందులో భాగంగా కొంపల్లి మున్సిపల్ పరిధిలోని విధాత్రి విల్లాస్ కాలనీలో అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

***తాగునీటి సరఫరాలో ఇబ్బందులు***

విధాత్రి విల్లాస్ వాసులు, సమీప కాలనీల ప్రజలు తక్కువ ఒత్తిడితో తాగునీరు సరఫరా అవుతుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నీటి సరఫరాలో ఒత్తిడిని పెంచి, ప్రతి ఇంటికీ సౌకర్యవంతంగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

***చీకట్లో ప్రధాన రహదారి.. భద్రతపై ఆందోళన***

కొంపల్లి నుంచి విధాత్రి విల్లాస్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు తెలిపారు. చీకటి కారణంగా భయాందోళనకు గురవుతున్నామని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. ప్రధాన రహదారిపై వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

***చెత్త డంపింగ్‌పై నిఘా పెట్టాలి***

ప్రధాన రహదారిపై రాత్రి వేళల్లో కొందరు ఇష్టానుసారంగా చెత్తను పడేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని వివరించారు. రాత్రి వేళల్లో చెత్తను అక్రమంగా పడేయకుండా పర్యవేక్షణ పెంచాలని, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కాలనీల్లో మౌలిక వసతుల సమస్యలను గుర్తించి, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విధాత్రి విల్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కొంపల్లి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ లావణ్య, మాజీ చైర్మన్ సన్న కవిత, శ్రీశైలం యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, కృష్ణసాగర్, షన్ను భాయ్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్‌పై నుంచి పడి నాలుగేళ్ల బాలుడి మృతి

**లెంకాలపల్లిలో విషాదం.. కుటుంబంలో తీరని శోకం**






నల్లబెల్లి: అక్టోబర్ 17, విజన్ ఆంధ్ర : లెంకాలపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తూ ట్రాక్టర్‌పై నుంచి కిందపడి నానబోయిన చెర్రీ (4) అనే బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. స్థానిక ఎస్ఐ సాయి ప్రసన్న తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 10.40 గంటల సమయంలో నానబోయిన కిరణ్ కుమారుడైన చెర్రీ ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్‌పై నుంచి కిందపడ్డాడు. వెంటనే బాలుడిని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- రంగురంగుల బతుకమ్మలతో కలెక్టరేట్‌లో సందడి..**

**- సంప్రదాయ ఆటపాటలతో హోరెత్తిన వేడుకలు**



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎనిమిదవ రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగినుల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగినులతో పాటు పురుష ఉద్యోగులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. పూల పండుగ ప్రత్యేకతను చాటుతూ పరస్పరం ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామీణాభివృద్ధి శాఖ (డిఆర్‌డిఓ), మెప్మా, జిల్లా పౌర సంబంధాల శాఖ, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ కార్యాలయాలకు చెందిన మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డి . ఆర్.ఓ. నిర్మలా, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇశ్రా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కాయకల్ప్ అవార్డ్ 202526లో మంచిర్యాల జిల్లా ఘన విజయం

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 17 ( విజన్ ఆంధ్ర) కాయకల్ప్ అవార్డ్స్ 202526 కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఘన విజయాన్ని సాధించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో టి.వి.వి.పి. వైద్యాధికారులను శాలువాతో సన్మానించి, మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాయకల్ప్ అవార్డ్స్ 202526 కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి రన్నరప్‌గా నిలిచి 10 లక్షల రూపాయల నగదు బహుమతిని గెలుచుకోగా, చెన్నూరు ఏరియా ఆసుపత్రి, లక్సెట్టిపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లు కమెండేషన్ అవార్డులతో పాటు ఒక్కొక్కటి 1 లక్ష రూపాయల నగదు బహుమతిని సాధించాయని తెలిపారు. ఆసుపత్రులలో పారిశుధ్యం, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ ప్రమాణాల మెరుగుదలకు వైద్యులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఈ విజయంలో 3 ఆసుపత్రుల పర్యవేక్షకులతో పాటు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కృషి అభినందనీయమని తెలిపారు. ఆసుపత్రులలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కొనసాగిస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ 3 ఆసుపత్రుల పర్యవేక్షకులు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం సమ్మెకు మద్దతు పలికిన బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ వారిని రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు కేవలం చాయ్ తాగే టైం లో కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయొచ్చనే మాట అన్నారని కానీ గెలిచిన తర్వాత కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పట్టించుకోవడంలేదని అన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇచ్చిన హామీని గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈరోజు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద హెల్త్ డిపార్ట్మెంట్ వారు చేస్తున్న ధర్నా ఐదో రోజుకు చేరిందని అన్నారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు, ఎన్నికల విభాగం అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఎ.ఈ.ఆర్.ఓ.లు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లతో సమన్వయం చేసుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసే విధంగా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన, అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండాలని, అనర్హుల వివరాలు ఖచ్చితంగా ఉండకూడదని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎ.ఈ.ఆర్.ఓ.లు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతుందని, ఓటర్ల నుండి సేకరించిన ధ్రువపత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఫారం 6, 7, 8 దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, పరిష్కార ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎల్‌లో టేబుల్ టాపర్‌గా కాకతీయ నైట్స్




హైదరాబాద్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : ఆర్చరీ ప్రీమియర్ లీగ్(ఏపీఎల్) రెండో సీజన్‌లో కాకతీయ నైట్స్ 6–0తో మైటీ మరాఠాస్‌పై విజయం సాధించి లీగ్ దశను టేబుల్ టాపర్‌గా ముగించింది. శనివారం నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో జరిగిన మ్యాచ్‌లో నికో వీనర్, వెన్నం జ్యోతి సురేఖ 60కి 60 పాయింట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. మరాఠాస్ తరఫున బొమ్మదేవర ధీరజ్, అలెజాండ్రా వాలెంటియా పోరాడినా ఫలితం దక్కలేదు. కాకతీయ నైట్స్ స్టార్ ఆర్చర్ నీరజ్ చౌహాన్‌కు విశ్రాంతినిచ్చింది. ఏపీఎల్ నిర్వహణను వరల్డ్ ఆర్చరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, 1992 స్పెయిన్ ఒలింపిక్ స్వర్ణ పతక విజేత జువాన్ కార్లోస్ హోల్ గాడో ప్రశంసించారు.

# దివ్య మృతిపై సమగ్ర విచారణ జరపాలి..!

## శ్రీకర ఆసుపత్రి వైద్యంపై కుటుంబ సభ్యుల డిమాండ్..!






కాప్రా /అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): యాప్రాల్‌కు చెందిన గండు శ్రీనివాస్ యాదవ్ కుమార్తె గండు దివ్య (21) మృతిపై నిష్పక్షపాత విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. బీ.ఎస్. సి. అగ్రికల్చర్ చదువుతున్న దివ్య డెంగ్యూ జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ.సీ.ఐ.ఎల్‌లోని శ్రీకర ఆసుపత్రిలో ఆమెకు అందించిన వైద్య చికిత్స, డిశ్చార్జి చేసిన విధానం, తిరిగి ఆసుపత్రిలో చేర్పించిన అనంతరం తీసుకున్న చర్యలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. అధిక జ్వరంతో బాధపడుతున్న దివ్యను తొలుత శ్రీకర ఆసుపత్రిలో చేర్పించగా, డెంగ్యూ జ్వరంగా నిర్ధారించి చికిత్స అందించారు. అక్టోబర్ 13న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. అయితే అక్టోబర్ 14న సాయంత్రం సుమారు 6 గంటలకు ఆమె ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో తిరిగి అదే ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ మరింత చికిత్స అందించడం సాధ్యం కాదని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దీంతో మెరుగైన వైద్యం కోసం అక్టోబర్ 15న సాయంత్రం 5 గంటల సమయంలో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. యశోద ఆసుపత్రిలో చేర్పించిన సమయంలో దివ్య రక్తంలో చక్కెర స్థాయి 10గా ఉందని, రక్తపోటును నమోదు చేయలేని పరిస్థితి ఉందని, రక్తంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తమకు సమాచారం అందిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ అక్టోబర్ 16న తెల్లవారుజామున 5.30 గంటలకు దివ్య గుండె ఆగిపోవడంతో మృతి చెందిందని పేర్కొన్నారు. దివ్య ఆరోగ్య పరిస్థితి క్షీణించడానికి కారణాలేమిటి, వ్యాధి తీవ్రతను సకాలంలో గుర్తించారా, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించారా, డిశ్చార్జి చేసే సమయంలో ఆమె ఆరోగ్య పరిస్థితిని పూర్తిస్థాయిలో అంచనా వేశారా, మరో ఆసుపత్రికి తరలించే నిర్ణయం సరైన సమయంలో తీసుకున్నారా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. శ్రీకర ఆసుపత్రిలో అందించిన వైద్య చికిత్సకు సంబంధించిన రికార్డులు, పరీక్షల నివేదికలు, డిశ్చార్జి వివరాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరారు. వైద్య నిర్లక్ష్యం జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కుమార్తెను కోల్పోయిన బాధ వర్ణనాతీతమని, దివ్యను తిరిగి తీసుకురాలేకపోయినా ఆమె మృతికి దారితీసిన పరిస్థితులపై నిజాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దివ్యకు న్యాయం చేయాలనే డిమాండ్‌కు కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజాస్వామ్యవాదులు, న్యాయం కోరుకునే పౌరులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో సూపర్ ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉంది

**- కేవలం మన రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపుతుంది**

**- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు.**



మంచిర్యాల (ప్రతినిధి) అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నిర్వహించిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ నినో తీవ్రత వల్ల రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, ఈ విపత్తును కరోనా మహమ్మారి తరహాలోనే ప్రజలందరి సహకారంతో సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజలందరూ సకరించాలని కోరారు. మంచిర్యాల నియోజకవర్గంలో ఎల్ నినో ఇబ్బంది కారణంగా నీటి కొరత ఉండే అవకాశం ఉన్నందున, రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే వరి కాకుండా, తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు. శాస్త్రవేత్తల హెచ్చరికల ప్రకారం నీటి సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు.. యాసంగిలో రైతులు నీటి లభ్యతను బట్టి అప్రమత్తంగా ఉండాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు చేస్తోందని తెలిపారు. ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.. మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బతుకమ్మ పండుగ కానుకగా ఆడపడుచులకు అందించే చీరాలు ఈసారి సంక్రాంతి పండుగకు 10 రోజుల ముందు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులరీత్యా కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ, సంక్రాంతి కి తమ సేవా కార్యక్రమం కొనసాగిస్తామన్నారు..అనంతరం మంచిర్యాల నియోజకవర్గానికి ఆడపడుచులందరికీ ముందస్తు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు మరియు అక్క చెల్లెలకు అన్నదమ్ములకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల, లక్సెట్టిపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, మంచిర్యాల జిల్లా ×చీఖజ అధ్యక్షులు పూదరి తిరుపతి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కార్పొరేటర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ కళ్లల్లో ఆనందం!!

**- అన్నదాత చేతికి లాభాల వరం**

**- అర్హులైన ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తాం**

**- వరికి స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటలతో కాసుల పంట పండించండి**

**- సోషల్ మీడియా అసత్య ప్రచారాలను నమ్మొద్దు**

**- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



పెద్దపల్లి బ్యూరో చీఫ్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర):
ఒక పేదింటి తల్లిదండ్రికి ఆడబిడ్డ పెళ్లి భారం కాకూడదన్నదే ప్రజా ప్రభుత్వ ప్రధాన సంకల్పమని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఉద్ఘాటించారు. శనివారం పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో 50 మంది లబ్ధిదారులకు రూ. 50,05,800/– విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. తమ బిడ్డల పెళ్లిళ్ల వేళ అండగా నిలిచిన చెక్కులను అందుకున్న తల్లుల ముఖాల్లో చిరునవ్వులు విరబూయగా, భావోద్వేగ వాతావరణం నెలకొంది.

*"ఆడబిడ్డ పెళ్లికి ఆలస్యం లేదు.. అపోహలు అసలే వద్దు"*

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. గడిచిన కాలంలో ఒక్క లబ్ధిదారుడికి కూడా చెక్కు అందడంలో జాప్యం జరగకుండా పారదర్శకంగా పంపిణీ పూర్తి చేశామని స్పష్టం చేశారు. పేదింటి ఆడబిడ్డలకు అందుతున్న సంక్షేమాన్ని సైతం రాజకీయం చేస్తూ, ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్, బీజేపీ నేతలు సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మాటలు చెప్పేవాళ్లను కాదు.. మీ కష్టకాలంలో చేదోడుగా నిలిచే మనసున్న ప్రభుత్వాన్ని నమ్మండి" అని పిలుపునిచ్చారు.

*రైతులకు లాభాల బాట: యాసంగిలో ప్రత్యామ్నాయ సాగు*

అన్నదాత శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కాలన్నదే తమ ఆకాంక్ష అని చెబుతూ.. రైతులు కేవలం సంప్రదాయ వరి సాగుకే పరిమితం కాకుండా ఆలోచించాలని సూచించారు. యాసంగిలో వరికి బదులుగా: మొక్కజొన్న, నువ్వులు, పల్లీలు (వేరుశనగ), పొద్దుతిరుగుడు వంటి డిమాండ్ ఉన్న వాణిజ్య, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో బ్రహ్మాండమైన లాభాలు గడించవచ్చని మార్గనిర్దేశం చేశారు.

*అర్హులందరికీ పారదర్శకంగా "ఇందిరమ్మ ఇండ్లు"*

అనంతరం మండలంలోని పలు గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎలాంటి వివక్ష, రాజకీయ జోక్యం లేకుండా గ్రామాల్లోని నిజమైన నిరుపేదలు, గూడు లేని అర్హులందరికీ పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరగాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నీడ కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కీసర నూతన సీఐగా ఎలక్షన్ రెడ్డి




కీసర, అక్టోబర్ 17, విజన్ ఆంధ్ర : కీసర పోలీస్ స్టేషన్ నూతన సిఐగా ఎన్. ఎలక్షన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు కంటోన్మెంట్ ఎస్ఓటి సీఐగా పనిచేసిన ఆయన బదిలీపై కీసర పోలీస్ స్టేషన్ కు వచ్చారు. నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన ఎలక్షన్ రెడ్డికి పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. పలు పార్టీల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో రంగురంగుల బతుకమ్మ సంబురాలు

**- మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- వ్యవసాయ శాఖ బతుకమ్మకు ప్రథమ బహుమతి.. రెవెన్యూ శాఖకు ద్వితీయ స్థానం**







రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా ఆడిపాడారు. వివిధ శాఖల మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను అలంకరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మల పోటీల్లో జిల్లా వ్యవసాయ శాఖ మొదటి బహుమతి సాధించగా, రెవెన్యూ శాఖ రెండో బహుమతి దక్కించుకుంది. ఎం.పీ.పీ.ఎస్., తంగళ్లపల్లి బతుకమ్మకు మూడో బహుమతి లభించింది. విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని, ఆదివారం సిరిసిల్లలో సద్దుల బతుకమ్మ సంబురాలు జరగనున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కే.ఎస్.బి. కుమారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వివిధ శాఖల జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, ఏంజెలా ఆల్ఫ్రెడ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అందరూ పాల్గొని దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలి - షబ్బీర్ అలీ

**- ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు.**




కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 17(విజన్ఆంధ్ర) : కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను షబ్బీర్ అలీ స్వయంగా పరిశీలించి కార్యక్రమాల నిర్వహణపై సమీక్షించారు. ఈ ఉత్సవాలను కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలందరూ కలిసి జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికలు పంపించి ఉత్సవాలకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు.

*– అన్ని శాఖల అధికారులతో సమీక్ష.*

దసరా ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, క్రీడలు, పోలీస్, అగ్నిమాపక, విద్యుత్, ట్రాఫిక్ తదితర శాఖల అధికారులతో షబ్బీర్ అలీ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే ప్రజల భద్రత, సౌకర్యాల విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

*– ప్రజల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు*

ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి సదుపాయం, భద్రతా ఏర్పాట్లు, మరుగుదొడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. కామారెడ్డి పట్టణంలో దసరా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సీనియర్ నాయకులు, పాత్రికేయ మిత్రులు, తతిదారులు పాల్గొన్నారు.

# గణేష్ నగర్ కాలనీలో నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులు..!

**- భక్తి గీతాలతో అలరించిన గాయకులు..!**





కా(ప్రా/అక్టోబర్ –17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : కుషాయిగూడ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ కాలనీలో శ్రీ దుర్గా మాత ఆలయం వద్ద.నాట్య గురువు కీసరి రామలక్ష్మి శిష్య బృందం అద్భుతమైన నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకుని, అందరి ప్రశంసలు అందుకుంది. ముఖ్యంగా ఐదేళ్ల చిన్నారి శాన్విక తన నృత్య ప్రతిభతో అందరినీ ఆశ్చర్యపరిచింది. చిన్న వయసులోనే ఎంతో ఆత్మవిశ్వాసంతో నృత్యం చేసి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంది. అలాగే గాన కళాకారుడు శ్రీనివాస్ చారి బృందం ఆలపించిన భక్తి గీతాలు కాలనీవాసులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగగా, కళాకారుల ప్రతిభను కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాలకృష్ణ చారి. జమాల్ వెంకన్న. వెంకటేష్ గౌడ్. జానీ. దుర్గమ్మ భక్తులు. మహిళా భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి .అక్టోబర్ 17: (విజన్ ఆంధ్ర) : చందానగర్ , పి.జె.ఆర్ స్టేడియం రోడ్ లోని దుర్గాభవాని అమ్మవారి మండపంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందానగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా స్థానికంగా కొలువుదీరిన దుర్గామాత మండపాన్ని సందర్శించి ,ఈ సందర్భంగా అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అర్చనలు కార్యక్రమాలలో పాల్గొన్న...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, జగన్మాత అయిన దుర్గాదేవి కృపాకటాక్షాలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గం అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు.ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, స్థానిక నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థభక్తులు పాల్గొన్నారు.

# ఓటరు దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**- అక్టోబర్ 25 నాటికి ఎస్ఐఆర్ నోటీసులు పూర్తి కావాలి - కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పరిష్కారంతో పాటు ఫారం–6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) పి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ పురోగతి, ఫారం–6, 7, 8 దరఖాస్తుల పెండింగ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విసికి వనపర్తి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, డీఆర్ఓ రామ్ రెడ్డితో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్ దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని, ఫార్మ్–18 ద్వారా వచ్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్టోబర్ 25వ తేదీలోగా ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నోటీసుల పరిష్కార సమయంలో ఆధార్ కార్డుతో పాటు మరో గుర్తింపు పత్రాన్ని స్వీకరించి, నిబంధనల ప్రకారం వివరాలు పరిశీలించాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల ధ్రువీకరణను వేగవంతం చేస్తూ, ఓటరు జాబితా సవరణను అత్యంత పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మున్సిపల్ కమిషనర్, టీపీవోలపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు

**- రోడ్డు విస్తరణలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనపై న్యాయపోరాటం**

**- ఈ నెల 30న హైకోర్టుకు హాజరుకావాలని అధికారులకు ఆదేశాలు**

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ పనుల్లో నిబంధనలు పాటించలేదంటూ మున్సిపల్ కమిషనర్ మరియు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీవో)లపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది.స్థానిక వివరాల ప్రకారం.. పెబ్బేరు నుండి వనపర్తి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా 40+40 = 80 అడుగుల వెడల్పుతో రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అయితే, ఒకవైపు పనులు పూర్తికాగా, మరోవైపు కొందరు వ్యక్తుల స్వలాభం కోసం అధికారులు, సబ్ కాంట్రాక్టర్లు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా కేవలం 35 నుండి 37 అడుగుల వెడల్పుతోనే రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ తప్పు కొలతల నిర్మాణాలపై బాధితులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు గతంలో (తేదీ: 07-08-2026, డబ్ల్యూ.పీ. నెం. 24042/2026) స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. వారం రోజుల్లో అక్రమ కట్టడాలను తొలగించి, రోడ్డుకు ఇరువైపులా 40+40 = 80 అడుగుల వెడల్పుతో నిబంధనల ప్రకారం రోడ్డు, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. అయినప్పటికీ మున్సిపాలిటీ అధికారులు ఉద్దేశపూర్వకంగా అక్రమ కట్టడాలను తొలగించడంలో జాప్యం చేశారని, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేశారని బాధితులు తెలిపారు. దీంతో అధికారుల తీరును సవాల్ చేస్తూ హైకోర్టులో కంటెమ్ట్ కేసు (కేసు నెం. 4724/2026) దాఖలు చేసినట్లు వెల్లడించారు. ఈ కోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి రాబోయే అక్టోబర్ 30వ తేదీన పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ మరియు టీపీవో హైకోర్టులో వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంది.

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ





శేరిలింగంపల్లి.అక్టోబర్ 17: (విజన్ ఆంధ్ర) : చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (చీఎ–65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 ఖవీ పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులలో భాగంగా జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు ను మరియు నాలా పై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణం పనులను తాజా మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి తో కలిసి పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చందానగర్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారి (చీఎ–65) శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ. 45 కోట్ల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే 2.7 ఖవీ పొడవుతో 4 లెన్ రహదారి విస్తరణ మరియు 2 లెన్ సర్వీస్ రహదారి విస్తరణ పనులలో భాగంగా జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్డు ను మరియు నాలా పై నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు నిర్మాణం పనుల లో వేగం పెంచాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా బాక్స్ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని , లింక్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ,పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, పనులలో అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకి తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిత్యం ట్రాఫిక్ రద్దీ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని, ట్రాఫిక్ కష్టాల నుండి గట్టెక్కించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ రహదారుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగినది అని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం జరిగినది, జాతీయ రహదారి నుండి శ్రీదేవి థియేటర్ రోడ్డు కు కలిపే లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేయాలని శ్రీదేవి థియేటర్ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు గట్టెక్కెల చూడాలని,రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు నరేందర్ బల్ల తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టు మరమ్మతులు పూర్తి చేయాలి..

**- పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి**

**- చౌటకూర్‌లో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన..**

**- రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా**



**చౌటకూర్‌లో ఎండిపోయిన వరి పొలాల పరిశీలన.. రైతులకు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ అండగా ఉంటుందని భరోసా**



చౌటకూర్ అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర):– చౌటకూర్ మండలం కేంద్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు. ఆందోల్ నియోజకవర్గాన్ని వెంటనే అధికారికంగా కరవు ప్రాంతంగా ప్రకటించి, పంట నష్టాలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. శనివారం సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించి, నీరందక ఎండిపోయిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చౌటకూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు సాగునీరు, విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలు చేతికందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

*సింగూర్ ప్రాజెక్టు మరమ్మతులు ఎప్పుడు పూర్తి చేస్తారు?*

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ, నిండుగా ఉన్న సింగూర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంపై చంటి క్రాంతి కిరణ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు, ఇతర పనుల పేరుతో నీటిని ఖాళీ చేసినప్పటి నుంచి ఏడాది గడిచినా మరమ్మతులు పూర్తికాలేదని ఆరోపించారు. ప్రాజెక్టులో నీటి నిల్వలు లేకపోవడం వల్ల సాగునీటి అవసరాలు తీర్చుకోవడంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సింగూర్ ప్రాజెక్టు మరమ్మతులను వెంటనే పూర్తి చేసి, భవిష్యత్తులో నీటి కొరత తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

*ప్రజా సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలి*

రాష్ట్రంలో కరవు పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నప్పటికీ, ప్రభుత్వం సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షంపై విమర్శలు చేస్తోందని చంటి క్రాంతి కిరణ్ ఆరోపించారు. యాదాద్రి విద్యుత్ ప్లాంటుకు బొగ్గు సరఫరా, ప్రాజెక్టుల నుంచి నీటిని ఎత్తిపోయడం, పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి అంశాల్లో పాలకుల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజలకు అవసరమైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, గవర్నర్ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

*ప్రభుత్వం ముందు మూడు ప్రధాన డిమాండ్లు*

1. ఆందోల్‌ను కరవు ప్రాంతంగా ప్రకటించాలి: వర్షాభావ పరిస్థితులు, భూగర్భ జలాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆందోల్ నియోజకవర్గాన్ని అధికారికంగా కరవు ప్రాంతంగా ప్రకటించాలి.
2. పంట నష్టపరిహారం చెల్లించాలి: సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటతో పాటు పత్తి, ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి, అర్హులైన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించాలి.
3. సింగూర్ మరమ్మతులు పూర్తి చేయాలి: ప్రాజెక్టు గేట్లు, ఇతర అవసరమైన మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి, నీటి నిల్వలు, సాగునీటి సరఫరాపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలి.

*రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది*

చౌటకూర్ మండలంలో పర్యటించిన సందర్భంగా రైతులకు ధైర్యం చెబుతూ, పంటలు నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, రైతులకు అండగా నిలుస్తుందని తెలిపారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో అమలైన రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, రైతాంగానికి మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ వీరేందర్, గ్రామ అధ్యక్షుడు ప్రభు లింగాగౌడ్, మురళి గౌడ్, దేవయ్య, దర్శన్ రెడ్డి, మల్లారెడ్డి, రాములు, అనంతయ్య, బసంత్ రెడ్డి, జాఫర్, మల్లేశం, అనిల్ రెడ్డి, గంగారాం, అశోక్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

**- నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి**

**- కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



మెదక్, అక్టోబర్ 17:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తూ, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం వార్షిక తనిఖీలో భాగంగా కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. నేరస్తులకు శిక్షలు పడేలా పటిష్ట ఆధారాలు సేకరించి, కోర్టుల్లో కేసుల నిరూపణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అనుమానితులపై నిఘా పెంచి, రాత్రి పెట్రోలింగ్‌ను పటిష్టం చేయాలన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచుకొని, స్థానిక సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగల సందర్భంగా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు నిర్వహించి, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఎస్పీ మాట్లాడుతూ.. విధులను క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలన్నారు. డయల్ 112కు వచ్చే అత్యవసర కాల్స్‌పై తక్షణమే స్పందించి బాధితులకు సత్వర పోలీస్ సహాయం అందించాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సీఐ లు రంగా కృష్ణ, సందీప్ రెడ్డి, ఎస్సై అమర్, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా అనంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కీసర, అక్టోబర్ 17, విజన్ ఆంధ్ర : నాగారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కౌకుంట్ల అనంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీ నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కౌకుంట్ల రాహుల్ రెడ్డి, కౌకుంట్ల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**రంగురంగుల బతుకమ్మలతో కలెక్టరేట్‌లో సందడి.. సంప్రదాయ ఆటపాటలతో హోరెత్తిన వేడుకలు**



మహబూబ్ నగర్ అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర ప్రతినిధి : మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎనిమిదవ రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగినుల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగినులతో పాటు పురుష ఉద్యోగులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. పూల పండుగ ప్రత్యేకతను చాటుతూ పరస్పరం ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామీణాభివృద్ధి శాఖ (డిఆర్‌డిఓ), మెప్మా, జిల్లా పౌర సంబంధాల శాఖ, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ కార్యాలయాలకు చెందిన మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డి . ఆర్.ఓ. నిర్మలా, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్, అక్టోబర్ 17:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్నీ సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో నుంచి గృహనిర్మాణ శాఖా అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యాన్ని సాధించాలని, ఇప్పటివరకు మొదలు పెట్టని మొదటి విడత, రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఇప్పటి వరకు మొదలు పెట్టని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ను గుర్తించి వారికి ప్రేరణ కల్పించాలన్నారు. ఈ గూగుల్ మీట్ లో పిడి హౌసింగ్ మాణిక్యం , హౌసింగ్ ఏ ఈ,డి ఈ లు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సద్దుల బతుకమ్మ

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- ఉప్పల్ నియోజకవర్గ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బండారి**



కా(ప్రా/అక్టోబర్ –17(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆడబిడ్డల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆడబిడ్డలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 9 రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్న బతుకమ్మ సంబురాలు తెలంగాణ ప్రత్యేకతను, మన సంస్కృతీ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాయని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రతి ఇంటా సంతోషం, సౌభాగ్యం, సిరిసంపదలను నింపాలని ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతి ప్రేమకు, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ, పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ అపురూపమైన సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మహిళల పాత్ర మరువలేనిదని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో మహిళల భాగస్వామ్యం ఎంతో కీలకమని బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళల గౌరవం, భద్రత, సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు ప్రాధాన్యతనిస్తూ వారు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు సమాజం అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ ముఖంలో చిరునవ్వు, ప్రతి ఇంట్లో సంతోషం, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరిసినప్పుడే బతుకమ్మ పండుగకు నిజమైన సార్థకత చేకూరుతుంది అని పేర్కొన్నారు.

# అలంపూర్‌లో విజన్ ఆంధ్ర స్టేట్ బ్యూరో ప్రత్యేక పూజలు ఘన సన్మానం

## జోగులాంబకు ఒడిబియ్యం, బాల బ్రహ్మేశ్వర స్వామికి అభిషేకం వేద ఆశీర్వచనం అందజేసిన అర్చకులు





డెస్క్,అలంపూర్, అక్టోబర్ 16 (విజన్ ఆంధ్ర): శారదీయ దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠంగా విరాజిల్లుతున్న అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని విజన్ ఆంధ్ర దినపత్రిక తెలంగాణ స్టేట్ బ్యూరో శనివారం దర్శించుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆలయంలో భక్తుల రద్దీ నెలకొన్న వేళ, విజన్ ఆంధ్ర స్టేట్ బ్యూరో ఆలయానికి విచ్చేసి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు ఇలా..**

ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం జగజ్జనని అయిన జోగులాంబ అమ్మవారికి ముత్తైదువులు సమర్పించే అత్యంత పవిత్రమైన ఒడి బియ్యం పోసి, పసుపు, కుంకుమ, గాజులు, చీర సారెతో అమ్మవారికి ప్రత్యేక అర్చన చేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, విజన్ ఆంధ్ర పత్రిక దినదినాభివృద్ధి చెందాలని, పాఠకాదరణ మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ అమ్మవారి ఆశీస్సులు కోరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం అందించారు. అలంపూర్ ఆలయ అధికారులు, అర్చకులు, పూజారులు చేసిన ఘన సత్కారానికి, అందించిన ఆతిథ్యానికి విజన్ ఆంధ్ర తెలంగాణ స్టేట్ బ్యూరో హృదయపూర్వక కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఆలయం కిటకిట:**

దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అలంపూర్ జోగులాంబ ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. అమ్మవారి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా పూలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబై భక్తిమయ వాతావరణం నెలకొంది.వారితో పాటు భరత్ తదితరులు ఉన్నారు..

# ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(విజన్ ఆంధ్ర) : ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిలి కలెక్టర్లకు సూచించారు.శనివారం, ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిలి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా నుండి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి లిరెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియలి ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిలి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు (లేదా) డూప్లికేట్ వివరాలు లేకుండా బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి హరిప్రియ మాట్లాడుతూ.. ఫారం-6, ఫారం-7, ఫారం-8 లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్ లో లేకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీ, వాటి పంపిణీ, విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అధికారి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ఓటరు జాబితాలో చేర్చేందుకు అర్హత ఉన్న వారి వివరాలను పరిశీలించి, సంబంధిత ప్రక్రియ పూర్తయిన వెంటనే తుది ఓటరు జాబితాలోకి చేర్చాలని ఆదేశించారు. నో మ్యాపింగ్, లాజికల్ డిస్క్రెపెన్సీ కేటగిరీల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణల అనంతరం పరిష్కరించాలని సూచించారు. అనర్హులుగా గుర్తించిన కేసుల్లో నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి, సంబంధిత ఆధారాలతో కూడిన స్పీకింగ్ ఆర్డర్‌ను ఏఈఆర్ఓ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, తదుపరి సమీక్షా సమావేశం నాటికి స్పష్టమైన పురోగతి చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఎ. నిర్మల, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జాఫర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు జూపల్లి, వాకిటి తో పాటు ఎంపీ మల్లు రవి,ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్**




అలంపూర్ అక్టోబర్ 17( విజన్ ఆంధ్ర బ్యూరో) : మహబూబ్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రంగారెడ్డి-హైదరాబాద్ -మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్,మంత్రులు జూపల్లి, వాకిటి తో పాటు ఎంపీ మల్లు రవి, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ అభ్యర్థి సమా రామ్మోహన్ రెడ్డి అందరికీ సుపరిచితుడు,సౌమ్యుడు విద్యావంతుడని అన్నారు. గ్రాడ్యుగేట్ చదివిన ప్రతి ఒక్కరు గతంలో వేసిన ఓటు వేసిన దానితో సంబంధం లేకుండా మళ్ళీ ఎనరోల్ చేసుకోవాలని అన్నారు.గతంలో ఉన్న ఓట్లకు ప్రస్తుతం 9% ఓట్లు అదనంగా చేరుతాయని, ఆ 9% ఓట్లను మన వైపు తిప్పుకునే ఆలోచన ఓటరుగా నమోదు చేసేటప్పుడే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సమా రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్, జిఎంఆర్, వీర్లపల్లి శంకర్, మేఘారెడ్డి, అనిరుద్ రెడ్డీ, వంశీ కృష్ణ, కార్పొరేషన్ చైర్మెన్ లు సరిత తిరుపతయ్య, ఓబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎస్.ఏ.వినోద్ కుమార్ గారు, కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, మూడ చైర్మెన్ లక్ష్మణ్ ,గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు, సంజీవ్ ముదిరాజ్, ఎన్ పి.వెంకటేష్, అలంపూర్ నాయకులు గ్రంధాలయ చైర్మెన్ నీలి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి, కౌన్సిలరు మహబూబ్ పాషా, మద్దిలేటి, మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ దొడ్డప్ప, వెంకటేష్, దేవేంద్ర, నాగాశిరోమణి, గంగిరెడ్డి, బదేసాబ్, మధునాయుడు, మద్దిలేటి, జైపాల్, ప్రభాకర్, హాసన్, దస్తగిరి, జయన్న, అలంపూర్ నియోజక వర్గం నుంచి మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సహ పలువురు,తదితరులు హాజరయ్యారు.




# ఎల్‌నినో.. కనిపించని విలన్!!

- తెలంగాణకు వాటర్ వార్నింగ్
- పాతాళానికి పడిపోయిన నీళ్లు
- బోర్లు బిగుస్తున్నాయి.. జలధారలు జారుతున్నాయి

*బోరులో నీళ్లు లేవు, చెరువులో నీరు లేదు, రైతు కంట నీరు ఆగదు, ఎల్‌నినో దెబ్బకు తెలంగాణ దాహంతో రగులుతోంది.11మీటర్ల లోతుకు పాతాళంలోకి జలాలు, రెట్టింపైన ట్యాంకర్ డిమాండ్, యాప్ లోనే దొరకని నీటి బిందువు, ఇది వార్త కాదు, మన బతుకుకు రెడ్ అలర్ట్. "విజన్ ఆంధ్ర" గ్రౌండ్ రిపోర్ట్ మన అందరి కోసం*






హైదరాబాద్ ( గ్రౌండ్ రిపోర్ట్ ), అక్టోబర్ 17:
ఎప్పుడూ నిండుగా కనిపించే మన చెరువులు ఇప్పుడు బీటలు వారాయి. నిన్న మొన్నటి వరకు 200 అడుగుల్లో పడ్డ నీళ్లు, ఇప్పుడు 500 అడుగులు తవ్వినా కనిపించడం లేదు. ఇది వార్త కాదు.. తెలంగాణ పల్లె పల్లెనా వినిపిస్తున్న ఆవేదన!
తెలంగాణలో ఇప్పుడు నీటి గంట మోగింది. అధికారికంగా వాటర్ బోర్డు అలర్ట్ ప్రకటించింది. కారణం ఒక్కటే – ఎల్‌నినో దెబ్బ.

**అసలు ఏమైంది? గ్రౌండ్ రియాలిటీ ఇదే!**

**పాతాళంలోకి జలాలు**

తాజా నివేదికల ప్రకారం రాష్ట్ర సగటు భూగర్భ జలమట్టం 7.52 మీటర్ల లోతుకు పడిపోయింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ లో పరిస్థితి మరీ దారుణం. సెప్టెంబర్ నెలాఖరు నాటికి యావరేజిగా 11 మీటర్ల దిగువకు పడిపోయింది. గతేడాది ఇదే సమయానికి 4.41 మీటర్లలో ఉన్న నీరు ఇప్పుడు కనుమరుగైంది. "ఐటీ కారిడార్"లో బోర్లు బోర్లాలి వర్షపాతం దారుణంగా పడిపోవడంతో భూమిలోకి నీరు ఇంకలేదు. దీంతో ఐటీ కారిడార్, శివారు ప్రాంతాల్లో బోర్లు పూర్తిగా ఎండిపోతున్నాయి. ఒకప్పుడు వాటర్ ట్యాంకర్ అంటే వేసవిలో మాత్రమే. ఇప్పుడు వానాకాలంలో కూడా ట్యాంకర్ రాకుంటే పూట గడవని పరిస్థితి.

**డిమాండ్ రెట్టింపు**

గత ఏడాదితో పోలిస్తే వాటర్ ట్యాంకర్ల బుకింగ్ లు రెట్టింపు అయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో అపార్ట్ మెంట్ల వాళ్లు కొత్తగా ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు.

**విలన్ ఎవరు? ఎల్‌నినో!**

సముద్రం వేడెక్కితే తెలంగాణ గొంతు ఎండుతుందని ఇప్పుడు అర్థమవుతోంది. ఎల్‌నినో ప్రతికూల ప్రభావం వల్ల వర్షపాతం తగ్గడంతో పాటు భూగర్భజలాల మట్టాలు పడిపోయే ప్రమాదం ఉందని జలమండలి ముందే హెచ్చరించింది. ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు – "రైతులారా, నీళ్లు అడగొద్దు... రాబోయే 9-10 నెలలు చాలా కష్టం" అని. అంటే పరిస్థితి ఎంత క్రిటికల్ గా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు అమ్మ ఒడిలో నీళ్లు తాగాం.. ఇప్పుడు ట్యాంకర్ కోసం యాప్ లో వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నాం.
ఇది మనం తెచ్చుకున్న కర్మేనా?

**లిఇప్పుడు ఏం చేయాలి? ప్రభుత్వం ప్లాన్ ఏంటి?**

ప్రభుత్వం ఖాళీగా లేదు. హైదరాబాద్ జలమండలి కొత్త అస్త్రం సిద్ధం చేసింది – 'గ్రీన్ వాటర్ ట్యాంకర్' డిజిటల్ ప్లాట్ ఫామ్. ప్రైవేట్ ఎస్టీపీల నీటిని రీసైకిల్ చేసి వాడుకోవడం, ట్యాంకర్ బుకింగ్ ను పూర్తిగా డిజిటల్ చేయడం దీని లక్ష్యం.

**మనం చేయాల్సింది చిన్నదే.. కానీ గొప్పది**

ఇంటి పైన పడ్డ ప్రతి చినుకును ఒడిసిపడదాం – వాన నీటి సంరక్షణ
బోర్ కు మోటార్ పెట్టే ముందు.. భూమికి క్షమాపణ చెప్పేంత బాధ్యతగా వాడుదాం
చెట్టు నాటితేనే.. రేపు బోర్ లో నీళ్లు ఊరుతాయి.
నీళ్లు లేకపోతే సెల్ ఫోన్ సిగ్నల్ ఉన్నా, బ్యాంక్ లో డబ్బున్నా వేస్టే.
నీళ్లు అంటే కేవలం హెచ్2ఓ కాదు.. మన తెలంగాణ బతుకు.
ఇది నీటి కోసం కాదు.. మనుగడ కోసం పోరాటం!

**మన పూర్వీకులు ఒక మాట చెప్పారు**

"నీరు ఉంటేనే జీవం." ఆ మాట ఇప్పుడు సామెత కాదు... సైరన్. ఇంట్లో ట్యాప్ నుంచి నీరు రావడం సహజంగా అనిపించొచ్చు. కానీ ఆ నీటి వెనుక ఒక వర్షపు చుక్క ఉంది. ఆ చుక్క వెనుక ఒక చెరువు ఉంది. ఆ చెరువు వెనుక ఒక భూగర్భ జలధార ఉంది. ఆ జలధార వెనుక మన భవిష్యత్తు ఉంది. ఇది వార్త కాదు.. మన ఇంటి కథ. నీళ్లను కాపాడుకుందాం, రేపటి తరాన్ని కాపాడుకుందాం.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# ఈజ్‌గాంలో వ్యవసాయ డ్రోన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

- రోజుకు 30 ఎకరాల్లో పురుగుమందుల పిచికారీ..
- ఎకరానికి రూ.300 నుంచి రూ.400 ఖర్చు



కాగజ్‌నగర్, అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాం గ్రామంలో కాగజ్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా కొనుగోలు చేసిన వ్యవసాయ డ్రోన్‌ను సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయ డ్రోన్ ద్వారా రోజుకు 30 ఎకరాల వరకు పంటలకు పురుగుమందులు పిచికారీ చేయవచ్చని, ఎకరానికి కేవలం రూ.300 నుంచి రూ.400 వరకు ఖర్చవుతుందని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పనులకు కూలీల కొరత ఉన్న నేపథ్యంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో వినియోగించడం ద్వారా సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వ్యవసాయ డ్రోన్ ద్వారా ఈజ్‌గాం గ్రామ సమీపంలోని వరి పొలాలు, కంది చేలపై పురుగుమందులను పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిళ్ళ సంగీత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్లు ధరణి రమేష్, నానాజీ, తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఏడీఏ మనోహర్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఏఈవోలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న బండి రమేష్

## ఖైతలాపూర్ దుర్గమ్మ తల్లి ఆలయం, చిత్తరామ టెంపుల్, బేగంపేట్‌లో ప్రత్యేక పూజలు,



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 17 (విజన్ ఆంధ్ర బ్యూరో) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , బండి రమేష్ వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైతలాపూర్‌లోని దుర్గమ్మ తల్లి ఆలయంలో ప్రకాష్ ముదిరాజ్ ఆహ్వానం మేరకు, చిత్తరామ టెంపుల్‌లో తూము వేణు, ఆహ్వానం మేరకు, అలాగే బేగంపేట్‌లో రమేష్ ఆహ్వానం మేరకు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలకు బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని బండి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.